03 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 67 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్

- ముస్లిం ల కోసమే కాంగ్రెస్ తాపత్రయం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02: బీసీ లందరూ తిరగబడుతున్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాదులోని ఇందిరా




# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్2( వెలుతురు): దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్య్రం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.



మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం



## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనీని వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

## ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- చదువుతో పాటు ఆటల్లోనూ మేటీ కావాలి
- యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి




## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ భవనాలు
- త్వరలో గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02: ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నస్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్-రిజిస్ట్రార్



## మోడీ స్వదేశీ వస్తు నినాదం

- ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి
- ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు
- 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల
- వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ






## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి
- కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు): రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ

## బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

- సొంత నిర్ణయాలను నాయకత్వంపై రుద్దబోం
- పదవుల కోసం ఏనాడూ పాకులాడబోం
- పార్టీ ఆదేశాలను శిరసావహిస్తాం
- దయచేసి పత్రికల్లో తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా
- కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిరిగా బీజేపీని చూడొద్దని మీడియాను విజప్తి చేస్తున్నా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వివరణ

కరీంనగర్ వెలుతురు ఆగస్టు 02: భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండబోవని, ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వమే నిర్ణయిస్తుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. “మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి







## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

- మిగులు జలాల గురించి అప్పడే ఎలా తేలుస్తారు
- కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు

కొల్లాపూర్,ఆగస్ట్2( వెలుతురు): బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో

# పుష్కలంగా నీరున్నా.. నిర్వహణ లేదు



- అందుకే రాష్ట్రాలమధ్య జల వివాదాలు
- ఏటా వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి నీరు
- షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే దేశం వేగంగా అభివృద్ధి
- రూ.5,233 కోట్ల రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- మంగళగిరి వేదికగా పలు కార్యక్రమాలకు గడ్కరీ శ్రీకారం

అమరావతి,ఆగస్ట్2( వెలుతురు): మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అందుకే రాష్ట్రాలమధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం అని గడ్కరీ అన్నారు. ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా,







## దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలే

- వాజ్‌పేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి
- ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు
- ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

## అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నం

- ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్‌లు తేవడమే మా లక్ష్యం
- గడ్కరీ చొరవతో పోలవరానికి నిధులు
- గడ్కరీ చేపట్టిన అనేక ప్రాజెక్టులు పూర్తి
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఆగస్ట్2( వెలుతురు): అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీలో నదులు, కాలువలు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్‌లు తేవడమే మా లక్ష్యం అని అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవ వల్ల దేశవ్యాప్తంగా రోజుకు 37 కి.మీ



(మొదటి పేజీ తరువాయి..)

## కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్

పార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు... ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ని కట్టబెట్టడానికి బీసీ రిజర్వేషనాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో 4 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే హైదరాబాదులో ముస్లిం కార్పొరేటర్ ల సంఖ్య పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ముస్లింలు లేనటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్నాడు ఎంబీసీ పేరుతో బీసీలను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈనాడు కాంగ్రెస్ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మరో మారు మోసగిస్తుందన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే మంత్రివర్గంలో బీసీ మంత్రి వర్గం శాతాన్ని ఎందుకు భర్తీ చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసేంతవరకు బిజెపి కాంగ్రెస్ ని వెంటాడుతూనే ఉంటుందన్నారు...

## ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

**హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు):**

ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం.. క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు.మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు.చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

## సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పోరేట్ స్థాయిలో అత్యాధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఒకే చోట ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పోరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## బీజేపీలో వ్యక్తిగత నిర్ణయాలుండవ్

కావాలంటూ సొంత నిర్ణయాలను ఎన్నడూ పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. నాయకత్వం ఏది చెబితే అది శిరసావహించి పనిచేస్తాం. పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేయడమే కార్యకర్తలుగా, నాయకులుగా మా బాధ్యత"అని పేర్కొన్నారు. శనివారం రోజున కరీంనగర్ జిల్లా చొప్పదండిలో కిసాన్ సమ్మాన్ నిధి, సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై వెళుతుండగా ఓ పత్రికలో తనను మంత్రి పదవి నుండి విముక్తి చేయాలంటూ వస్తున్న వార్తలపై మీడియా అడిగిన ప్రశ్నకు పైవిధంగా బదులిచ్చారు. ఈ సందర్భంగటా సంజయ్ ఏమన్నారంటే... భారతీయ జనతా పార్టీలో వ్యక్తిగత నిర్ణయాలు ఉండవు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలనేది పార్టీ నాయకత్వం ఆలోచిస్తుంది. పదవుల కోసం మేం ఎన్నడూ పాకులాడబోం. అంతేగానీ పార్టీ వద్దకు పోయి మాకు ఈ పదవి కావాలి? ఆ పదవి కావాలని సొంత నిర్ణయాలను పార్టీ నాయకత్వంపై రుద్దబోం. ఎందుకంటే బీజేపీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. పార్టీ ఆదేశాలను శిరసా వహిస్తాం. ఏది చెబితే అది చేస్తాం. దయచేసి ఇలాంటి తప్పుడు వార్తలు రాయొద్దని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ను చూసి బీజేపీ కూడా అట్లనే అని భావిస్తున్నారమో... అట్లా కాదు. బీజేపీలో సమష్టి నిర్ణయాలుంటాయి. వాటిని అమలు చేసే బాధ్యత కార్యకర్తలుగా మాపై ఉంటుంది. కమిట్ మెంట్ కలిగిన నాయకుడిగా భావిస్తాం.

## శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**తిరుమల,ఆగస్ట్2( వెలుతురు):**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు.

మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

## లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.

ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

## మోడీ స్వదేశీ వస్తు నినాదం


**వారణాసి, ఆగస్ట్2 ( వెలుతురు):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు. భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారనుందని ప్రధాని మోదీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి 'స్వదేశీ' ఉత్పత్తుల విప్లవానికి నడుంకట్టాలి. కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఇటీవల భారత్-రష్యా బంధంపై ట్రంప్ స్పందిస్తూ.. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూఢిల్లీపై 25శాతం సుంకాలు విధించిన అగ్రరాజ్యాధినేత.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తే అదనంగా పెనాల్టీలు ఉంటాయని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే మోదీ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్దత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమిషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్ధంగా 9వ షేడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.

## బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు



చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ-సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.

## పింగళి వెంకయ్యకు బాబు, జగన్ నివాళి

**అమరావతి,ఆగస్ట్2( వెలుతురు):**

ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు నివాళి అర్పించారు. ఆజన్మాంతం భరతమాత సేవలో తరించిన మహనీయుడు అని కొనియాడారు. జాతీయ పతాకం వినువీధిలో ఎగురుతున్నంత కాలం పింగళి వెంకయ్య మనకు గుర్తుంటారని తెలిపారు. ప్రతి భారతీయుడు ఎప్పటికీ గర్వించే తివర్ణ పతాకాన్ని అందించారని పేర్కొన్నారు.పింగళి వెంకయ్యకు మంత్రి నారా లోకేశ్ నివాళి అర్పించారు. ఆయన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరు గడించారని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పింగళి వెంకయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందామని లోకేశ్ అన్నారు. ఇకపోతే మాజీ సిఎం జగన్ కూడా పింగళికి నివాళి అర్పించారు. ఆయన గొప్ప దేశభక్తుడని అన్నారు. ఆయన మన తెలుగువాడు కావడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

## తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన ఎస్పీ శ్రీనివాస్



**తూప్రాన్ వెలుతురు న్యూస్, ఆగస్టు 02:**



తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను శనివారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసులు లాంఛనంగా ప్రారంభించారు. కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి సి.సి కెమెరాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జ్యువలరీ షాపు వద్ద, అలాగే బడులు, గుడులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, ప్రతి చోటా విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో అనైతిక, అసాంఘిక కార్యక్రమాలు, నేర ప్రవృత్తులను అరికట్టేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. గంజాయి, మట్టిపదార్థాలు సరఫరా, క్రయ విక్రయాల పై నిఘా కోసం ఒక ఎస్ ఐ సిబ్బంది తో ఒక టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం మూలంగానే యాక్సిడెంట్ లు జరిగినట్లు నిర్ధారించి ఈ టీమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాంగ్ రూట్ లో వెళితే ఒక వెయ్యి రూపాయలు జరిమాన వేసి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రతి సర్కిల్ పరిధిలో 5 నైట్ పెట్రోలింగ్ టీమ్ లు ఏర్పాటు చేసి 24 x 7 అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. ప్రతి నెల రెండు సార్లు కాటన్ సెర్చ్ జరిపి అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని తెలిపారు. విజిబుల్ గా ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 7 వరకు రెండు గంటల పాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మహేందర్,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ లు రంగ కృష్ణ,వెంకటరాజా గౌడ్,జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి తూప్రాన్ ఎస్ ఐ శివానందం, ఎస్సై 2 యాదగిరి, వాణి, మనోహర బాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 33ని తప్పనిసరిగా అమలు చేయాలి

**-ప్రభుత్వానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రుల మొర**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**

తెలంగాణ విద్యార్థులకు న్యాయం చేసే లక్ష్యంతో గత ఏడాది తీసుకువచ్చిన జీవో నెంబర్ 33 ఈ ఏడాది తప్పనిసరిగా అమలు చేసి ఇక్కడి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల తల్లిదండ్రులు మొరపెట్టుకున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లిదండ్రులు ఎస్ ఎన్ చారి, అంజయ్య, మధు సంధ్య తదితరులు మాట్లాడారు. జీఓ సక్రమంగా అమలు కాకపోతే ఇక్కడి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి పూర్తి చేసిన వారు మాత్రమే స్థానికులుగా గుర్తించి సీట్లు కేటాయించే వెసులుబాటు ఇచ్చారని అన్నారు. అందుకు విరుద్ధంగా గత ఏడాది కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రభుత్వం జీవోను సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ఇక్కడి స్థానికత లేని విద్యార్థులు తప్పుడు సర్టిఫికెట్లతో అడ్మిషన్లు పొందారని ఆరోపించారు. దీంతో ఇక్కడి విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం ఎంబిబిఎస్ సీట్లకే పరిమితం కాదని పీజీలో కూడా అన్యాయం కొనసాగుతుందని అన్నారు. గత ఏడాది తరహాలో ఈ ఏడాది కూడా వైద్య విద్యలో సీట్లను కొల్లగొట్టే ప్రయత్నాలను ప్రభుత్వం అడ్డుకోవాలని కోరారు. జీవో 33 కఠినంగా అమలు కాకపోతే ఇక్కడ విద్యార్థులకు ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదని అన్నారు.

# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**



రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తుందని తెలిపారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్దిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశ దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని కనీస వసతులు కూడా లేవని అన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్దిదారులకు కేటాయించబోతున్నామని తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్దం చేసి ఉంచామన్నారు.

### తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి పిఎ, డిప్యూటీ తహశీల్దార్ డాక్టర్ పైళ్ల నవీన్‌రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు మరియు సాహిత్యం ఐదవ ఎడిషన్‌ను మంత్రిగారు ఆవిష్కరించారు. పుస్తక రచయిత నవీన్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. మూస పద్దతిని వదిలి సరికొత్త ఆలోచనా విధానంతో ప్రస్తుత పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం సంఘటితంగా పోరాడాలి

**తెలంగాణ జన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో వి. హనుమంతరావు పిలుపు**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీలందరూ సంఘటితంగా పోరాటం చేయడమే ఏకైక మార్గమని మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు అన్నారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్ నెరవేరే అవకాశం ఇప్పుడు దగ్గర్లో ఉందని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని అడ్డుకుంటోందని ఆరోపించారు. బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై, ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ 'తొండి సంజయ్'లా మాట్లాడుతున్నాడని తీవ్ర విమర్శలు చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అగ్రవర్ణాల పార్టీ అని ఆరోపించారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాస్ సురేష్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దు తు ఇవ్వకుండా మోసం చేస్తున్నది పార్లమెంట్ సమావేశం లో బిల్లు ను ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు టీజెస్ పార్టీ ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో తీర్మానం ప్రవేశ పెట్టారు ప్రస్తుత పార్లమెంట్ సమావేశం లలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను ప్రవేశ పెట్టి చట్టం చేసి తమిళ్ నాడు తరహా లో రాజ్యాంగం లో 9వ షెడ్యూల్ చేర్చి బీసీ లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఈ సమావేశం లో తీర్మానం చేశారు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్,పల్లె వినయ్ కుమార్ లు అధ్యక్షత వహించారు. గౌడ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్, బీసీ సంఘాల నేతలు గణేష్ చారి, లక్ష్మణ్ యాదవ్, బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివ గౌడ్ మద్దెల సంతోష్ ముదిరాజ్ శివ ముదిరాజ్, జర్జీ రెడ్డి %ూణూఖ% రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వర్ రావ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు



మహేష్ యాదవ్ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ , ధర్మార్జున్, బైరి రమేష్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్, రైతు విభాగం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జావేద్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి

## ఆగస్టు 3, 4 న ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ కార్యక్రమం

**ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు...**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**

మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3 - ఆగస్టు 4, 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి- ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని , ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రాష్ట్ర కార్యాలయంలో 'ఘర్ ఘర్ బిజెపి' పాంప్లెట్‌ను కాసం వెంకటేశ్వర్లు విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శులు డా.ఎస్.ప్రకాష్ రెడ్డి, మాధవి తదితరులు పాల్గొన్న ఈ మీడియా సమావేశంలో డా.కాసం వెంకటేశ్వర్లు మాట్లాడిన ముఖ్యాంశాలు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ అనే విస్తృత కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదు... స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ ఇది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన, కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి, పలువురు ఎంపీలు పాల్గొని రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. అందులో భాగంగా 31 జిల్లాల్లో జెడ్పీ చైర్మన్ ఎన్నికలకు సంబంధించిన జిల్లా వర్క షాప్‌లను విజయవంతంగా పూర్తి చేశాం. ఇప్పుడు 566 మండలాల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మండల స్థాయి వర్క షాప్‌లు కూడా పూర్తయ్యాయి. బూత్ స్థాయిలో ప్రజలతో మమేకమవడానికి బిజెపి వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించబోతుంది. మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3 - ఆగస్టు 4, 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి- ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లబోతున్నారు.

**ఈ కార్యక్రమంలో ముఖ్య అంశాలు ఇవే:**

ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి, ప్రధాని మోదీ గారి సందేశం అందించాలి. మోదీ గారు మిమ్మల్ని ఆశీర్వదించమని పంపారు" అనే భావనతో ప్రచారం.. మద్దతు తెలిపేందుకు 92400 15366 అనే మిస్డ్ కాల్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇది కేవలం ఓ ప్రచారం కాదు... ప్రస్తుత కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాల అవినీతి పాలనను ప్రజల్లో బహిర్గతం చేసేలా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను మేల్కొల్పేలా.. ప్రజల నుంచి ఆ పార్టీలపై ధిక్కారం వెల్లువెత్తేలా చేసే ఉద్యమం. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసిందో.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తోంది. ఈ వివరాలన్నింటినీ మేము ప్రజలకు చెబుతాం. నినాదం ఒక్కటే: "తెలంగాణలో మార్పు రాలే... బతుకులు మారలే... అనే నినాదంతో ప్రజలను కలవబోతున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, ప్రతి కుటుంబంలో ఓ గోస ఉంది. నిధుల్లేక చాలామంది తాజా మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకుంటున్నరు. కౌలు రైతుల బాధ వర్ణనాతీతం. రైతు భరోసా పేరుతో హామీ ఇచ్చి... అమలు చేయకుండా కౌలు రైతులను నట్టేటముంచింది రేవంత్ ప్రభుత్వం. వీధి దీపాల నుంచి పారిశుద్య వ్యవస్థ వరకు ఎక్కడికక్కడ ప్రభుత్వ హస్తక్షేపం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదీ స్థితి. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఈ రెండు పార్టీలు - కాంగ్రెస్, బీఆర్ఎస్. కానీ తమ కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా పాలన కొనసాగించాయి. కాబట్టి ప్రజల మద్దతుతో, ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో స్థానిక సంస్థలలో కూడా భారతీయ జనతా పార్టీని ప్రబలంగా నిలపడం లక్ష్యం కావాలి.

నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆదుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో. కౌలు రైతుల విషయంలో చెప్పుకుంటే - ఇది ఒక అంతులేని బాధ. వారికి ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి, "రైతు రుణ మాఫీ చేశాం", "రైతు భరోసా ఇస్తున్నాం" అని చెప్పి చేతులు దులుపుకుంది. కౌలు రైతులను పూర్తిగా ముంచారు

**- ఇదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ యథార్థం.**

ఇంతకుముందు కేసీఆర్ కుటుంబం "కే ట్యాక్స్" పేరుతో అవినీతికి పాల్పడేది. ఇప్పుడు "ఆర్ఆర్ ట్యాక్స్" నడుస్తోంది. అవినీతి కుంభకోణాలు రాష్ట్రాన్ని కుదిపేస్తున్నాయి. గతంలో "అవినీతిని నిర్మూలిస్తాం", "అవినీతి పరులను జైల్లో పెడతాం" అని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు తానే అవినీతికి పరాకాష్ఠగా మారిపోయి, కమిషన్ల పేరు చెప్పి కాలయాపన చేసే ప్రభుత్వంగా మారిపోయారు. ఇటీవల మనం చూస్తున్నదేంటంటే.. రాష్ట్రంలోని దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయి. అమ్మవార్ల గుళ్లు ధ్వంసం చేయడం వంటి దారుణ ఘటనలు, మన సంస్కృతికి భిన్నంగా, తెలంగాణలో విస్తరిస్తున్నాయి. రేవంత్ రెడ్డి సర్కారు ఒక హిందూ విరోధి సర్కారు అనే తేలిపోతోంది. ఈ వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ, ఊరూరూ తిరుగుతూ మేము వెళ్లబోతున్నాం. బీసీలకు సంబంధించి 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలి. ముస్లింలను కలిపితే "నీ అయ్య జాగీరా - నీ అబ్బ జాగీరా" అంటూ బీసీల హక్కులను ఇంకొకరికి దారాదత్తం చేయడం అని ప్రశ్నిస్తాం. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి హెచ్చరిక ఇవ్వడం కోసం మేము గ్రామగ్రామాన వెళ్లి ప్రజలకు వివరిస్తాం.. ఇదే సమయంలో, భారతీయ జనతా పార్టీ - నరేంద్ర మోదీ నాయకత్వంలో గ్రామాలలో ఎలాంటి వివక్షత లేకుండా అనేక అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది. రాష్ట్రానికి అవసరమైన నిధులను కేంద్రం నుండి తెస్తోంది. మొక్కలు నాటే కార్యక్రమాల నుంచి మొదలుకొని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల విస్తరణ వరకు అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. "అంత్యోదయ" లక్ష్యంగా, రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి బియ్యం అందిస్తున్నారు. తాజాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నారు. యువత భవితవ్యాన్ని మెరుగుపరిచేలా ఉద్యోగ కల్పన, నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయి. అలాగే, "వందనం" అనే కార్యక్రమం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించి, గ్రామీణ మహిళల జీవితాలను మెరుగుపరుస్తున్నారు. ఇదే తరహాలో వందేమాతరం ఎక్స్‌ప్రెస్ రైళ్లు, సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు, యూరియా ఫ్యాక్టరీలు తెరిపించడం, జాతీయ రహదారుల విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్ మంజూరు.. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాల అమలు జరిగింది. మొత్తం మీద, మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామ పంచాయితీని ఒక యూనిట్ గా తీసుకొని ఊరూరా ప్రచారం చేస్తాం. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను, అవినీతి పాలనను ఎండగట్టేలా రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకురావడమే మేము లక్ష్యంగా ముందుకెళ్తాం. ప్రతి గ్రామ పంచాయతీని ఒక యూనిట్‌గా తీసుకుని, మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం కోసం గ్రామాల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాం. ప్రతి బూత్‌లో ఆగస్టు 3-4 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు కీలకంగా పాల్గొంటున్నారు. నేడు (ఆగస్టు 3వ తేదీన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో, బిజెఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి నిర్మల్‌లో, ఎంపీ డీకే అరుణ గారు మహబూబ్‌నగర్‌లో, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్లలో పాల్గొంటారు. ఈ విధంగా రాష్ట్ర స్థాయిలోని నాయకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రతి జిల్లాలో నాయకుడు, రాష్ట్ర నాయకులు తమ తమ ప్రాంతాల్లోని ప్రతి బూత్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. "గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం" అనే నినాదంతో రేపటి నుంచి ప్రతి గ్రామాన్ని చేరుకుంటాం. అందరం కలిసికట్టుగా భారతీయ జనతా పార్టీకి సహకరించమని కోరుతాం. మీరు ఇటీవల ఎనిమిది పార్లమెంట్ సీట్లు గెలిపించి కేంద్రంలో మాకు మీ ఆశీస్సులు ఇచ్చారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కూడా మీ సహకారం కోరుతున్నాం. ప్రజల వద్దకు చేరేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వివరిస్తాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నాం.


# సంపాదకీయం..

# ఎదురుదాడితో...అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధకారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది.ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని




వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది.అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్ని తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.



# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

భారతదేశ చరిత్రలో ఓ వ్యక్తి జీవితమే ప్రజల జీవితాలను మార్చగలదని రుజువు చేసిన మానవుడి పేరు – డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్. ఆయన ఏమి చేశారు? అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలంటే, ముందు ఆయనను అర్థం చేసుకోవాలి. ఒక అణగారిన బాలుడిగా పుట్టి, ప్రపంచ ప్రసిద్ధి చెందిన రాజనీతిజ్ఞుడిగా ఎదిగిన ఆయన జీవితం సామాజిక న్యాయం కోసం జరిగిన ఓ యుద్ధ కథ. ఈ దేశ ప్రజల చిత్తశుద్ధిని ప్రశ్నించిన ఓ ధైర్యవంతుడి పోరాటం. అందుకే ఆయన జీవితాన్ని అధ్యయనం చేయడం అనేది భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకోవడం కూడా.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891లో మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబవాడలో పుట్టాడు. ఆయన అస్పృశ్యులలో ప్రసిద్ధి చెంది న మహర్ కులంలో పుట్టాడు. ఆయన వారి తల్లిదండ్రులకు 14వ సంతానంగా జన్మించాడు. అంబేద్కర్ తండ్రి మిలట్రి రెజిమెంట్లో పనిచేశాడు. అంబేద్కర్ తల్లి రమాబాయి చిన్ననాడే మరణించింది. 4తన చిన్ననాటి నుంచే వర్ణ వ్యవస్థ అనే దయ్యాన్ని ఎదుర్కొనాల్సి వచ్చింది. పాఠశాల క్లాసులోకి వెళ్లినా, మాయిత్రిని తాకలేకపోయినా, కుండలో నీళ్లు తాగలేకపోయినా – అంబేద్కర్ మనస్సులో ఓ అసహనాన్ని రగిలించాయి. సంస్కృత భాష చదవాలనుకున్నా, బ్రాహ్మణ గురువులు అంగీకరించలేదు. కానీ ఆ అవమానాలన్నీ ఆయనను నెమ్మదిగా ఉద్యమవేత్తగా మార్చాయి. చిన్నతనంలోనే ఆయనకు ఒక విషయం స్పష్టమైంది – "జ్ఞానం కోసం కులం అడ్డుకావడం అన్యాయమే!"

ఎల్ఫన్స్టోన్ హై స్కూల్లో అంబేద్కర్ మెట్రికులేషన్ పూర్తి చేశాడు. తర్వాత ఆయన ఎల్ఫిన్ స్టోన్ కాలేజీలో 1912కి బి ఎ పూర్తి చేశా డు. ఈ చదువులకు బరోడా మహారాజు ఉపకారవేతనం ఇచ్చాడు. బరోడా మహారాజు ఆర్థిక సహకారంతో 1913లో అంబేద్కర్ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ కి వెళ్లాడు. న్యూయార్క్ ఉన్న కొలంబియా యూనివర్శిటీలో ఆయనచేరాడు. ప్రొవిన్షియల్ ఫైనా న్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా అనే అంశంమీద ఆయన పరిశోధన వ త్రాన్నిసమర్పించాడు. ఈయన పరిశోధనను ప్రసిద్ధ ఆర్థికశాస్త్రవేత్త ఇ.ఆర్.ఎ సెలిగ్మన్ పర్యవేక్షించాడు. ప్రసిద్ధ తాత్వికులు జాన్ ద్యూయి ప్రభావం అంబేద్కర్ మీదబలంగా పడింది. అమెరికా విశ్వ విద్యాలయంలో ఉన్న స్వేచ్ఛా, సౌభ్రాతృతకు ఆయన ఉత్తేజితుడ య్యాడు. కులం పునాదుల మీద అప్పుడే ఆయన పరిశోధన ప్రా రంభించాడు.

భారతదేశంలో ఆయన చిన్నతనంలో అనుభవించిన అస్పృశ్యతా వివక్షకు చలించిపోయాడు. అమెరికాలోఉన్న నల్లజాతుల కంటే కూడా అస్పృశ్యుతల వివక్ష దారుణమైందని గమనించాడు. ఏ విద్య నుండైతే ఆయన స్ఫూర్తి పొందాడో ఆ అస్పృశ్యతా నిర్మూ లనకు కూడా విద్యే ప్రధాన ఆయుధంగా ఆయన చేసుకున్నాడు. అంబేద్కర్ లిఖిత సాహిత్యానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తించాడు. మౌఖిక జాతులు, లిఖిత జాతులు ఆధిపత్యం కింద ఉన్నాయని కూడాగుర్తించాడు. అధ్యయనాన్ని జీవన క్రమంగా మార్చుకున్నాడు. భారతదేశంలోని మేధావులలో ఉన్న కపటం, ద్వేషం, ఈర్ష్యలు ఆయ నకులేవు. ప్రేమ, ప్రజ్ఞ, కరుణ అనే మూడు సూత్రాలతోనే ఆయన జీవవన శిల్పాన్ని మలచుకున్నాడు. ఆయన పరిశోధన చేసే రోజు ల్లోనే రెండు వేల పుస్తకాలు సేకరించుకున్నాడంటేనే ఆయన జీవన శైలి మనకి అర్థమవుతుంది. ఆ రోజుల్లో న్యూయార్క్ సిటీకి విద్య కోసంవెళ్లిన భారతీయ విద్యార్థులు సుఖలాలసులై ఉండేవాళ్లు. విద్యా ర్జనపట్ల కంటే సిటీలో ఉండే వినోదానికి ఎక్కువ లొంగిపోయే వాళ్లు. అయితే అంబేద్కర్ అందుకు భిన్నంగా జీవించాడు. 1916 వచ్చేనాటి కి ఆయనకు 25 ఏళ్లు. ఆయన లండన్ మరో డాక్టరేట్ కోసం వెళ్ల డు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో ఆయన తన పరిశోధనను ప్రారంభించాడు. అది ముగియకుండానే బరోడా సంస్థానం నుంచి ఆయనకు ఉపకారవేతనం ఆగిపోయింది. అందుకు ఆయన చాలా బాధపడ్డాడు. ఆయన బరోడా సంస్థానంలో మిలటరీ సెక్రటరీగా చేరి అక్కడ అవమానాల్ని చవిచూచి, బరోడా నుండి ఉద్యోగాన్ని నిరాకరించి బొంబాయి వచ్చి 1920 కల్లా ఆయన చదువుల కోసం మళ్లీ లండన్ వెళ్లడం ఆయన గొప్పదనం దాగుంది. ఎక్కడ ఆయ నకు ఆటంకాలు వస్తున్నాయో అక్కడ ఆయన ఎదురుతిరిగి పోరాడి విజయాన్ని సా ధించాడు. కృం గిపోవడం, ని ద్రాణమై పో వడం, అయ్యో అశక్తులమే అని ఆలోచించడం ఆయనకులేదు. నేటి దళితవి ద్యార్థిలోకం ఆ యన నుంచి నేర్చుకోవలసింది ఈ సంకల్ప బలమే. ఆయన ఈ చదువు కోసం ఎంతో కష్టపడి ధనాన్ని కూర్చుకుని ఇంకా కావాల్సిన దాన్ని పారి స్లోని తన స్నేహితుడు దగ్గర తీసుకున్నాడు. అప్పటికి ఆయనకు " పెళ్లి అయింది. పిల్లలు కూడా. అంబేద్కర్ లండన్లో చేసిన పరి శోధనా పత్రం పేరు 'ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ' ఇది 1923కి పూర్తి అయింది. ఈ డి.ఎస్.సి డిగ్రీ ద్వారా ప్రపంచంలో ప్రమాణబద్ధ మైన ఆర్థికవేత్తగా మారాడు. లండన్ విశ్వవిద్యాలయాలలో పరిశోధ నా పత్రాలను సమర్పించడం అంత తేలికైనా విషయం కాదు. భార – తదేశంలో ఆస్థాయికి ఎదిగినవాళ్లు అప్పటికీ, ఇప్పటికీ ఎవరూ లేరు. బి భారతదేశంలో నేడు జిడిపి గురించి మాట్లాడేవాళ్లు ఈ గ్రంథాన్ని చదవకపోతే భారతదేశ ఆర్థికవ్యవస్థను గూర్చి తెలుసుకోలేరని వారు తెలుసుకోలేకపోతున్నారు. ఈకాలంలోనే అంబేద్కర్ అటు న్యూయార్క్ పట్టణాన్ని, ఇటు లండన్ నగరాన్ని, మరోపక్క బొంబాయి నగ రాన్ని, అందులో ఉన్న విద్యా వ్యవస్థల్ని సాపజిక, రాజకీయ వ్యవ –స్థల్ని పోల్చిచూశాడు. అంబేద్కరి సాపేక్షికతా అధ్యయనం. ప్రతి – విషయాన్ని ఆయన జీవనఅనుభవం నుంచి చూస్తాడు. అంబేద్కరి " లోతైన చూపు. విస్తృత అధ్యయనం చేశారు, ఇక ఈ ఘనత భారతదేశంలో ఎవరికీ రాలేదు. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసించిన అంబేద్కర్ తన ప్రజల కష్టాల్ని మరచిపోలేకపోయారు. విదేశాల్లో ఉన్నా ఆయనకు తెలియంది లేదు – తన తల్లిదండ్రుల భూమిపై ఉన్న కష్టాలు.విద్యనుంచి వచ్చిన వెంటనే అంబేద్కర్ తలపెట్టింది – సామాజిక రీత్యా సమానత్వాన్ని. ఆయన స్థాపించిన "బహిష్కృత హితకారిణీ సభ" ద్వారా అణగారిన వర్గాల కోసం పనిచేశాడు. 1927లో మహద్ సత్యాగ్రహం ద్వారా దళితులకు పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లను వినియోగించేందుకు పోరాడారు. 1930లో కళారామ్ ఆలయం ప్రవేశానికి నిషేధానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారు. ఆ ఉద్యమాలు అనేవి ఒక వ్యక్తిగత రక్షణ కోసం కాదు – నలుగురికి అవకాశాలు కల్పించేందుకు ఆయన ఉద్యమాలు. అంబేద్కర్ రాజకీయ చైతన్యాన్ని సాధించాలంటే, దళితులకు ప్రత్యేక ఓటింగ్ హక్కులు కావాలన్న నమ్మకంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించారు. గాంధీజీతో జరిగిన పూణే ఒప్పందం తర్వాత, ఆయనకి ఉపాధికారాలు తగ్గినా, ఆ విషయంపై ప్రజల్లో చైతన్యం పెరిగింది. 1936లో ఆయన "ఇండిపెండెంట్ లేబర్ పార్టీ" స్థాపించి శ్రమజీవుల హక్కుల కోసం పోరాటం ప్రారంభించారు. ఈ ఉద్యమాలు వలన దళితులు తాము కేవలం ఓటర్లే కాదు, శక్తివంతమైన నాయకులుగా మారగలమనే నమ్మకం పెరిగింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, అంబేద్కర్ స్వతంత్ర భారతదేశ తొలి న్యాయ మంత్రిగా నియమితులై, రాజ్యాంగ రూపకర్తగా బాధ్యత తీసుకున్నారు. ఆయన రచించిన రాజ్యాంగం – ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన ప్రజాస్వామ్య గ్రంథంగా నిలిచింది. ఆ రాజ్యాంగంలో అనుబంధ 14, 15, 16, 17, 46, 340, 341, 342 వంటి నిబంధనలు అణగారిన వర్గాల సామాజిక సమానత్వానికి శాశ్వత హక్కుగా నిలిచాయి. అస్పృశ్యత నిర్మూలన, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ఆర్థిక న్యాయం, మత స్వేచ్ఛ వంటి అంశాలపై ఆయన గంభీరంగా పనిచేశారు.బాబాసాహెబ్ మహిళల అభ్యున్నతికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. హిందూ కోడ్ బిల్ ద్వారా మహిళలకు ఆస్తిపై హక్కులు, వివాహసంబంధమైన స్వేచ్ఛ, విధవలకు మళ్లీ పెళ్లి చేసుకునే హక్కు వంటి విషయాల్లో చట్టపరంగా మార్పులు చేయాలని ప్రణాళిక వేశారు. అప్పటి కేంద్రంలో ఉన్న హిందూ సంస్కృతి వాదులు దీనికి తీవ్ర వ్యతిరేకత చూపగా, ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేశారు – కానీ న్యాయం కోసం రాజీ పడలేదు! 1956లో నాగ్‌పూర్‌లో దాదాపు 5 లక్షల మంది దళితులతో కలిసి అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. హింసాత్మక, విభజనాత్మక వర్ణవ్యవస్థను తిరస్కరించి, సమానత్వం, దయ, జ్ఞానాన్ని నమ్మే బౌద్ధ ధర్మాన్ని ఒప్పుకున్నారు. "బుద్ధం శరణం గచ్ఛామి" అన్న మాటల్లో ఆయన ఆశయం నాటలైపోయింది – ఇది కేవలం మత మార్పిడి కాదు, అది ఒక మానవీయ ధర్మ మార్గం.బాబాసాహెబ్ చనిపోయి పలు దశాబ్దాలు గడిచినా, ఆయన వచనాలు, పోరాటాలు, తత్వం నేటికీ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. సమాజంలో ఉన్న వర్గవివక్ష, కుల దుశ్చర్యలు, ఆర్థిక అసమానతలు, మహిళలపై వివక్ష, ఇవన్నింటికీ ఆయన చూపిన మార్గం సరైనదే. ఆయన నినాదాలు – "ఒక్కడిని తక్కువ చేయొద్దు", "తలకిందులుగా ఉన్న సమాజాన్ని పైకి తేవాలి", "ఏదైనా సాధించాలంటే చదువు, పోరాటం, సంఘటితత" – ఇవన్నీ నేటికీ మార్గదర్శక శక్తులుగా నిలుస్తున్నాయి.విద్యే మన జ్యోతి: ఎంత కఠినమైన పరిస్థితుల్లోనైనా విద్యలో తగ్గకూడదని ఆయన జీవితమే చెబుతుంది.

### తప్పు సహించవద్దు:

అన్యాయం చూసినపుడల్లా ప్రశ్నించాలి.సామాజిక న్యాయం కోసం రాజీ పడకూడదు: పదవికి రాజీనామా చేసినా, విలువలకు రాజీపడని నేత ఆయన.స్వీయ గౌరవం కోల్పోకూడదు: ఇతరులు చిన్నచూపు చూశారన్న కారణంగా మనమేం తక్కువ కాదు.

### పురోగమన మార్గం బౌద్ధమతం వంటి మానవతావాద దిశ:

హింసను తిరస్కరించి, శాంతి, దయ, జ్ఞానాన్ని ఎంచుకోవాలి. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి ఇచ్చిన గొప్పబహుమతి.

బాబాసాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ విధానం భారత సమాజంలో సమానత్వం సాధించడానికి ఒక బలమైన సాధనంగా నిలిచింది. ఆయన రిజర్వేషన్లను మతపరంగా కాకుండా, ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ పరంగా వెనుకబడిన వర్గాలను ముందుకు తేవడానికి వినియోగించారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ నిర్మించిన అనేక మౌలిక అంశాలలో, రిజర్వేషన్ వ్యవస్థ ఒక ప్రధాన సూత్రంగా ఉన్నది.

అంబేద్కర్ రిజర్వేషన్లను మతం మీద కాకుండా, సామాజిక మరియు చరిత్రాత్మక వెనుకబాటుదనాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని రూపొందించారు. ప్రత్యేకించి దళితులు (అనాదిగా అణచివేయబడిన అణగారిన వర్గాలు) centuries నాటి కుల వ్యవస్థ వల్ల అన్ని రకాల అవకాశాలనుండి పక్కకు నెట్టబడ్డారు. అంబేద్కర్ దృష్టిలో ఇది మతపరమైన వివక్ష కాదు, ఒక చరిత్రాత్మక సామాజిక దురవస్థ. అందుకే ఆయన 'Scheduled Castes' అనే పదాన్ని రాజ్యాంగంలో ప్రవేశపెట్టి వారికి రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు.అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు – ఒక వ్యక్తి పేదవాడిగా ఉండటం వల్ల కాకుండా, ఒక వర్గం విద్య, ఆర్థిక, సామాజిక అణచివేత అనుభవించిన చరిత్ర కలిగి ఉండటం వల్లనే రిజర్వేషన్ అవసరం. ఎందుకంటే దళితులు, ఆదివాసీలు, తదితర వర్గాలు మాత్రమే కాకుండా, కొన్ని ఇతర పేద సామాన్య వర్గాలు కూడా ఉన్నప్పటికీ, వాటికి చరిత్రాత్మక అణచివేత అనుభవం లేదు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ రిజర్వేషన్లను 'సామాజిక న్యాయం' సాధించేందుకు రూపొందించారు, 'ఆర్థిక రిజర్వేషన్'ను ఆయన అప్పట్లో వ్యతిరేకించారు.

అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 340, బిసి రిజర్వేషన్ 15(4), 16(4), 330, 332 వంటి ప్రకటనల ద్వారా రిజర్వేషన్లకు బలమైన మౌలిక ప్రాతిపదికను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలకూ, ప్రభుత్వ ఉద్యోగాలకూ రిజర్వేషన్లను హామీ ఇచ్చారు. ఇది రాజకీయ సమానత్వానికి మార్గం వేసింది.అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగంలోని ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రాజ్యాంగబద్ధ నియోజకవర్గాలు (reserved constituencies) రాజకీయ అధికారాన్ని అందించేలా ఉన్నాయి. ఇది కేవలం ఓటు హక్కుతో సరిపోలేదుకదా, శాసనసభలలో, పార్లమెంటులో వారి హక్కులను వారు సాక్షాత్కరించేందుకుఅవకాశంకల్పించింది.అంబేద్కర్ దృష్టిలో రిజర్వేషన్లు ఒక 'అత్యవసర సామాజిక చింతన'. ఆయన అభిప్రాయం ప్రకారం, సామాజికంగా అణచివేయబడిన వర్గాలకు అవకాశం కల్పించకపోతే, దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. ఆయన చెప్పినట్టు – "Political democracy cannot last unless there lies at the base of it social democracy".

అంబేద్కర్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా నేటి కొన్ని రాజకీయ పార్టీలు మతపరంగా రిజర్వేషన్లను చర్చిస్తున్నాయి. ఇది అంబేద్కర్ తత్వానికి విరుద్ధం. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ ఒక సామాజిక మార్పు సాధించేందుకు మార్గం. అది సామాజిక, విద్యా, రాజకీయ రంగాల్లో సమానత్వానికి ఊతమిచ్చే ఒక శక్తివంతమైన విధానం.బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రిజర్వేషన్లు మతం ఆధారంగా కాకుండా, సామాజిక–ఆర్థిక వెనుకబాటుతనం, చరిత్రాత్మక అణచివేత, విద్యలో తగ్గుదల, మరియు రాజకీయ ప్రతినిధిత్వ లోపం వంటి అంశాల ఆధారంగా ఉన్నవి. ఇది ఒక తాత్విక, రాజ్యాంగబద్ధమైన మార్గం. ఇది ఎప్పటికీ ఓ సామాజిక న్యాయ సాధనగా నిలిచిపోతుంది. ఇక జననంగా కాదు, జన్మహక్కుగా గుర్తింపు ఇవ్వాలి అనే సందేశం. ఆయన గొప్పతనం ఎక్కడ ఉందంటే, తన జీవితాన్ని వ్యక్తిగతమైన ఘనతకోసం కాకుండా, కోట్లాది మంది జీవితాలను వెలిగించేందుకు వినియోగించారు. ఆయన గురించి ఒకరు అన్న మాటలు ఇలా ఉన్నాయి:"తమ రాజ్యాల కోసం మానవులను వేల మంది బానిసలుగా మార్చి రాజులుగా ఎదిగారు, కానీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వేలాది బానిసలుగా మారిన వారిని ఓటు ద్వారా రాజులను చేశారు" ద గ్రేట్ ఫిలాసఫర్ భారతరత్న..

**డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్.**

*జై భీమ్! జై భారత్!*



మన్నారం నాగరాజు

## శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు.



**మేడిపల్లి వెలుతురు ఆగస్టు 02:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బోనాల జాతరకు ఆహ్వానం పలుకుతూ పలారం బండి కార్యక్రమం చేపడుతున్న బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొత్త శ్రీకాంత్ యాదవ్,ప్రధాన కార్యదర్శి జడిగె సుధాకర్ యాదవ్ ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు శ్రీశ్రీశ్రీ బంగారం మైసమ్మ దేవాలయం నుండి బయలుదేరునని దీనికిగాను ప్రజా ప్రతినిధులకు,బోడుప్పల్ ప్రజానీకానికి సగర్వంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ..అమ్మలగన్నా అమ్మ చల్లని చూపు దీవెనలు,కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సలహాదారులు,కమిటీ మెంబర్స్ ఈగ వెంకటేష్ ముదిరాజ్,శ్రీరాములు,రమేష్,తలరి కృష్ణ యాదవ్, ముదిగొండ బిక్షపతి,కొత్త శ్రీశైలం యాదవ్,దాసరి రమేష్ యాదవ్, శ్రీరాములు, మహేష్,కాటేపల్లి సత్యం రెడ్డి, కళారి వెంకటేష్ యాదవ్,కటారి అశోక్ యాదవ్,జనిగే వెంకటేష్ యాదవ్,కొత్త వినోద్ యాదవ్,ఈగ మల్లేష్ ముదిరాజ్,తలారి మల్లేష్ యాదవ్,బజార్ కిరణ్ గౌడ్ తదితరులు ఆహ్వానం పలికారు.



బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న తూర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి మాజీ అధ్యక్షులు తూళ్ళ నర్సింహా గౌడ్

**తూర్కయంజాల్ వెలుతురు ఆగస్టు 02:**

## బీసీ రిజర్వేషన్ల గురించి బిజెపి.కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీలు తలా ఒక మాట మాట్లాడుతున్నాయి.

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**
బీసీ రిజర్వేషన్ల పెంపు గురించి బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు తలా ఒక మాట మాట్లాడుతు బీసీలను గందరగోళానికి గురి చేస్తున్నాయని నిజంగా ఈ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆయా పార్టీలను ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని ఆగస్టు 2న శనివారం రోజున ఇందిరాపార్క్ వద్ద బిజెపి నాయకులు ధర్నా చేశారని,తెలంగాణ జాగృతి సంస్థ వారు ఆగస్టు 4న ఇందిరాపార్క్ దగ్గర దీక్ష అంటున్నారని,ఆగస్టు 6న కాంగ్రెస్ పార్టీ వారు చలో ఢిల్లీ కార్యక్రమం పేరుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం,ఆగస్టు 8న కరీంనగర్లో బీసీల మహాసభ నిర్వహిస్తామని బిఆర్ఎస్ పార్టీ వారు చెబుతున్నారని నిజంగా ఈ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అందరూ ఏకమై బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కృషి చేయాలని లింగంగౌడ్ ఆయా పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

**- చెరువులు, కుంటల పరిరక్షణపై చర్చించిన కమిషన్.**

**- రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు**

**- సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్**

**- సమగ్ర పాలసీ తోనే చెరువులు, కుంటల అభివృద్ధి: ఉత్తమ్**

**హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు):**



రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ–అయ్యింది. ఈ భేటీ–లో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు– రాష్ట్రంలో చెరువులు, కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీ–లను ఏర్పాటు– చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు– వేయడం, వాటర్ బాడీస్ కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది. ఐతే ప్రధానంగా చెరువులు కుచించుకపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోవడం జరిగిందని వివరించింది. రాష్ట్రంలో చెరువులు కాపాడుకుపడానికి సమగ్రమైన పాలసీ ఉండాలని రైతు కమిషన్ తెలిపింది. ఆ పాలసీని కమిషన్ తయారు చేయనున్నట్లు– వివరించింది. నిపుణులతో పాలసీ కి సంబంధించి ప్రసెంటేషన్ మీటింగ్ త్వరలో కమిషన్ ఏర్పాటు– చేయనున్నట్లు–.. ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానం కు మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించినట్లు– కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# తప్పుడు పత్రాలతో ప్లాట్లను కబ్జా చేసేందుకు యత్నం

**- విలేకరుల సమావేశంలో బాధితుల మొర**

**మేడిపల్లి వెలుతురు ఆగస్టు 02:**
భవిష్యత్తు కోసం ముప్పై సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్లను..కబ్జాదారులు గద్దల్లా వాలి కబ్జా చేయాలని చూస్తున్నారని బాధితులు వాపోతున్నారు.వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని శ్రీపాద ఎన్ క్లేవ్,విష్ణు పూరి కాలనీల వాసులు మేడిపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధితులు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి,శ్రీపాద కాలనీలో సర్వేనెంబర్ 79/ఆ,124ఆ,125/ఆ,126/ఆ,122/ఆ లో భూ యజమానుల నుండి పోగుల నరసింహారెడ్డి జిపిఏ చేసుకోని ప్లాట్లుగా చేసి క్రయవిక్రయాలు చేశారని అందులో ప్లాట్లను కొనుగోలు చేశామన్నారు.వాటికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్,మున్సిపల్ పర్మిషన్ తీసుకొని నిర్మాణం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయగా సదరు స్థలం జమాల్,కాశీం అనే వేరే భూమి యజమానులతో తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్న దిలీప్ రెడ్డి అనే వ్యక్తి కొంతమంది గుండాలతో అక్కడికి వచ్చి బెదిరింపుకు



పాల్పడ్డాడని తెలిపారు.మాకు ముఖ్యమంత్రి బంధువుల అండ ఉందని మా జోలికి వస్తే ఒక్కొక్కరి అంతూ చూస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ సందర్భంగా బాధితులు వాపోయారు.గుండాలు వచ్చి తమ స్థలం వద్ద హాల్ చల్ చేస్తున్న క్రమంలో పోలీసుల రక్షణ కోరి 100కు కాల్ చేసి ఫోలీసులకు సమాచారం ఇవ్వగా మొబైల్ వాహనంలో వచ్చిన పోలీసులు అక్రమార్కులకే మద్దతు పలికి వారికే సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికి పలుమార్లు పిఎస్ లో ఫిర్యాదు చేశామని అయిన మాకు న్యాయం జరగడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోట శ్రీనివాస్ రెడ్డి,ధర్మారావు,కే వెంకటయ్య, రామారావు, జె.యన్.గౌడ్,ఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

### ఎలాంటి ఒత్తిడిలు లేవు...

### మేడిపల్లి సీఐ అర్ గోవింద్ రెడ్డి

స్థలం వివాదం విషయంలో మేం ఎవరికి మద్దతు ఇవ్వలేదు.ఘర్షణ వాతావరణం రాకుండా ఇతరులకు ఇబ్బంది కలుగకుండా పరిష్కారం చేసుకోవాలని ఇరు వర్గాలకు చెప్పటం జరిగింది.ఈ విషయంలో మాకు ఎవరి వత్తిడి లేదు మేము చట్టపరంగా మా విధులను సక్రమంగా నిర్వహించడం జరుగుతుంది.

## జలమండలి అధికారుల నిర్లక్ష్యం.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**
హిమాయత్ నగర్ డివిజన్ లోని రాజమహల్లాలో గత ఏప్రిల్ లో పైప్లైన్ పనులను చేయడం జరిగింది. దీన్ని సంబంధించిన ఎక్స్ట్రా పైపులను అధికారులు అక్కడే పెట్టి వెళ్లిపోయారు ఇది గమనించిన హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఎన్నోసార్లు జలమండి అధికారులకు ఆ పైపులు అక్కడి నుంచి తీయాలని విజ్ఞప్తి చేశారు కానీ అధికారులు నిమ్మకు నీరుతున్న ఉండి ప్రభుత్వ సొమ్ము వృధా అయినట్టు అక్కడే పెట్టి ఉంచారు. ఈరోజు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ తన సొంత



డబ్బులతో ఒక ట్రాలీని మాట్లాడి ఆ పైపులను జలమండలి కార్యాలయంలో దించి ప్రభుత్వ పైసలతో కొన్న పైపులను గాలికి వదిలేసిన అధికారులపై నిరసన వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, జైస్వాల్ సందీప్, శేఖర్, హితేష్, జై కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది చేనేత రంగానికి వివిధ పథకాల కింద వెయ్యి కోట్లు అందించాం

- తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 02:**
ఈ ఏడాది చేనేత రంగానికి వివిధ పథకాల కింద 1000 కోట్ల రూపాయల సాయం అందించడం జరిగింది శనివారం వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్లో ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ ఎక్స్పోను రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోయిన ఏడాది నుంచి వీరు చేస్తున్న కృషి ప్రశంసించదగినదని రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలను ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ కల్పించడానికి కృషి చేస్తుందన్నారు ప్రతి పౌరుడు చేనేత వస్త్రాలను ధరించి చేనేత వృత్తిని కాపాడాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు . ప్రాచీనమైన, తరతరాలుగా మన సంస్కృతిలో భాగమైన ఈ వృత్తిని కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం దేఅన్నారు . కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ , గడ్డం జగన్నాథం మరియు అఖిల భారత పద్మశాలి



యువజన విభాగం జాతీయ ఇన్చార్జి అవ్వారి భాస్కర్ లు ఉత్పత్తిదారుల నుండి సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలు ఈ ఎక్స్పో ద్వారా అందుబాటులో ఉన్నాయని ఇట్టి అవకాశాన్ని హైదరాబాద్ నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా చేనేత వృత్తిని ప్రోత్సహించిన వారు అవుతారని తెలిపారు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప మాట్లాడుతూ నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు నేతన్నలను ప్రోత్సహించాల్సిన అవసరం సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు చేనేత వస్త్రాలు పర్యావరణాన్ని రక్షించడంలో కీలక భూమిక పోషిస్తాయని పలు పరిశోధనలు వెల్లడించాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్, ,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్, ఏబీపీఎస్ యువజన విభాగం సెక్రటరీ బరెంకల ప్రియ, టిపిఎస్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ సప్నా రాజ్ కుమార్ చిన్నకోట్ల , గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ , ఏబీపీఎస్ కోశాధికారి కొక్కుల దేవేందర్, బి టిపి పిఎస్ మహిళా విభాగం కోశాధికారి రేఖా నోముల , సికింద్రాబాద్ పద్మశాలి సమాజం అధ్యక్షులు నోముల రాంప్రకాష్, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు చిన్ని రాకేష్ అరుణశ్రీ ,కైరం కొండస్వరూప, బొమ్మరిల్లు విజయ ,సన్నపురి సరోజ , మౌనికకటకం ,ఆడెపు శాంతి అర్షణ్ పల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

**- ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే**

**- ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు**

**- కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ**

**హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు):**



పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు–లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

**- కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**

**హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు):**



మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

## యువతను క్రీడల వైపు మళ్ళిస్తున్నాం

**- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేయత్నం**

**- మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్2( వెలుతురు):**
యువతను క్రీడల వైపు మళ్ళిస్తూ ,అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుటకు తెలంగాణ క్రీడల పాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కన్ క్లేవ్ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసులు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే కొత్తగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తూ అన్ని క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఈ పాలసీ ద్వారా క్రీడలు ఎంతగానో అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ



వాటి ప్రాముఖ్యతను పెంచే విధంగా నూతన క్రీడా విధానం అమలు చేస్తూ అమలు చేయుటలో పని చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పాలసీ అమలులో గతంలో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు, దీర్ఘకాలంగా క్రీడల్లో ఉన్న వారు, క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించే వారికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభిస్తున్న క్రీడల పాలసీ క్రీడల అభివృద్ధి కొరకు క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయుటకు దోహదపడుతుందని మంత్రి తన అభిప్రాయాన్ని తెలిపారు. ఈ పాలసీలో పొందుపరిచిన జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహకుల సహాయ సహకారాలు తీసుకొని ఆస్థాయిలో క్రీడల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. 2036లో జరిగే ఒలింపిక్స్ ను లక్ష్యంగా చేసుకొని క్రీడాకారులకు ఆయా క్రీడలలో శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, తమ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచే విధంగా క్రీడాకారులకు విధి విధానాలను కల్పిస్తూ ఈ పాలసీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపారని మంత్రి తెలిపారు. తమ ప్రభుత్వం బడ్జెట్లో క్రీడలకు ఎక్కువ నిధులు కేటాయించిందని, క్రీడల స్టేడియాలకు, క్రీడాకారుల వసతులకు, వసతులకు క్రీడాకారులకు కల్పించే మౌలిక వసతులకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ– చైర్మన్ శివసేనారెడ్డి, అడ్వైజర్ జితేందర్ రెడ్డి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేశ్ రంజన్, ్శాఆ్శ వైస్ చైర్మన్ మరియు ఎం.డి. సోనీ బాల, గోపిచంద్ అకాడమీ ఫౌండర్ పుల్లెల గోపీచంద్, ప్రముఖ క్రీడాకారులైన గగన్ నారంగ్, అంజు బాబి జార్జ్, సుమిత్ పాండే, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి, నీలం బాబర్ దేశాయ్, తతగత ముఖర్జీ, సబనాయకన్ విశ్వనాథ్, అడిళ్ళ సుమరివాల, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో హక్కులకై ఉద్యమిస్తాం

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ

**జనగామ జిల్లా వెలుతురు ఆగస్టు 02:**



శనివారం రోజున జనగామ జిల్లా వడ్లకొండ లో అమరుల యాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లోనే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు, ఎక్సిగ్రేషియా, పెన్షన్ తదితర



సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని అన్నారు. గీత కార్మికుల హక్కులకై పోరాడి అమరులైన వారందరినీ యాది చేసుకుంటూ అమరజీవి బొలగాని పుల్లయ్య వర్ధంతి న ప్రారంభమైన ఈ యాత్ర సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి రోజు ముగుస్తుందని గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు భీమగోని చంద్రయ్య జండావిష్కరణ చేశారు, జనగామ ప్రాంతనికి చెందిన అంబటి సత్యనారాయణ, గనగాని గౌరయ్య, నామాల శంకరయ్య, దూడల నరసయ్య, బసవగాని కుమార్ మరియు వడ్లకొండ గ్రామంలో చనిపోయిన గీత కార్మికులందరికీ నివాళులర్పించారు. వడ్లకొండ సొసైటీ అధ్యక్షులు నామాల ఎల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్ ,వడ్లకొండ వెంకటేష్, బసవగాని మహేందర్, బండపల్లి శంకరయ్య, బాల్నే రాజయ్య, బుర్ర లక్ష్మీనారాయణ, కుర్ర రాజు, తాళ్ల పెల్లి అంజయ్య బైరగోని బలరాములు, బైరగోని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య ,మండల కార్యదర్శి బాల్నే కార్తీక్ ,మూల వైకుంఠం, మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు, టిసిఎస్ అధ్యక్షులు బైరు బాలరాజు ,నాయకులు నామాల యాదగిరి, నామాల భాస్కర్, నామాల రవి నామాల రాజ,తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల స్ఫూర్తితో గీత కార్మికులు ఉద్యమించాలి

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయ రాములు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 02**

కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేసి తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం కల్లు గీత కార్మికులకు ఉన్నదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని జయరాములు గీత కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు.శనివారం రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కల్లు గీత కార్మిక ఉద్యమము లో పనిచేసి అమరులైన అమరులను స్మరిస్తూ జరుపు అమరుల యాధిలో సామాజిక చైతన్య యాత్ర ను రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రాంత కల్లు గీత కార్మిక ఉద్యమంలో కీలక భూమిక వహించిన అమరజీవి మునుకుంట్ల ఎల్లయ్య




చిత్రపటానికి పూలమాలవేసి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు నివాళులర్పిస్తూ జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో బోలగాని జయరాములు మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే మునుకుంట్ల ఎల్లయ్య మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, కల్లు గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించాలని ప్రతి గీత కార్మికుడికి మోటార్ బైక్ ను అందించాలని. తాటి చెట్టు నుండి పడి మరణించిన వారికి శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలకు తక్షణమే నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని. వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీమోకులు అందించాలని, గీత కార్మికులకు 4000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని వర్తింపచేయాలని. తాటి ఈత వనాల పెంపకం కోసం5 ఎకరాల భూమి కేటాయించాలని నీటి సౌకర్యం కల్పించాలని ప్రతి జిల్లా మండల కేంద్రంలో నీరా దుకాణాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా నాయకులు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుట్ల లెనిన్, కూనూరు శ్రీనివాస్, భూపతి నరసింహ, బావండ్లపల్లి సత్యం, గోపగోని శంకరయ్య, వీరమల్ల ముత్తయ్య, అంతటి మల్లేశ%శీ%, ఎర్ర మల్లేష్,ఎర్ర సత్తయ్య, బాలగోని నరసింహ, రామ లక్ష్మయ్య, బొడిగె రమేష్, వీరమల్ల ముత్తయ్య, దంతూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన రాజ్ గోపాల్ రెడ్డి

**చండూరు మండలం వెలుతురు ఆగస్టు 02:**

నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరో మారు మానవత్వం చాటుకున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్ కి హృదయ స్పందన (HeartBeat) తక్కువ ఉండటంతో అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాల్సిన అవసరం పడింది.. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలా అని ఆలోచిస్తుండగా గ్రామానికి చెందిన వ్యక్తులు రమేష్



పరిస్థితి ని రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు... విషయాన్ని తెలుసుకున్న రాజ్ గోపాల్ రెడ్డి ఆసుపత్రికి అయ్యే లక్ష రూపాయలు అందజేసి ఆ నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు. రాజ్ గోపాల్ రెడ్డి ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో ఆ నిరుపేద కుటుంబం చేతులెత్తి నమస్కరిస్తు జీవితాంతం రుణపడి ఉంటామంటున్నారు.



# ఆగస్టు 5,6,7 తేదీలలో తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో ఏ ఐ ఎఫ్ ఎఫ్ డబుల్ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

## సెప్టెంబర్ 11న రామన్నపేటలో భువనగిరి యాదాద్రి జిల్లా మత్స్యకారుల జిల్లా సదస్సు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 02**

టీ ఎం కె ఎం కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పిలుపు తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం భువనగిరి యాదాద్రి ముఖ్య బాధ్యుల సమావేశం ఈరోజు కందుల హనుమంతు అధ్యక్షతన అమరవీరుల భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి ఎం కె ఎం కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ హాజరయ్యారు. లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ, భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 6కోట్ల మంది మత్సకారులు, మత్సకార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నది. మత్యవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్స్యకారులు, సముద్రతీర ప్రాంత మత్యకారులు, చేపల మార్కెట్లలో హెరీల్సేల్,రీటైల్ వ్యాపారం చేసేవాళ్లు చేపల ఎగుమతులు,దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్స్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో




అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు,గడుపుతున్నారని అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏ ఐ ఎఫ్ ఎఫ్ డబుల్ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల5, 6, 7 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో,జరుగుతున్నాయి, తెలంగాణ రాష్ట్రం నుండి 20 మంది ప్రతినిధులు హాజరవు తున్నామని, మూడు రోజులపాటు జరగబోయే అఖిల భారతమత్స్యకారుల మహాసభలలో దేశంలోని మత్స్యకారుల సమస్యలపై వారి హక్కుల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు,నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తామని, అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏఐ ఎఫ్ ఎఫ్ డబుల్ ఎఫ్ దేశవ్యాప్తంగా మత్స్యకారులను చైతన్యం చేస్తుందన్నారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను కలరాస్తుందని మత్స్యకారులకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలను ఎత్తి వెస్తుందని అందులో భాగంగానే ఎన్ సి డిసి ఎన్ ఎఫ్ డి బి స్కీములను రద్దు చేసారని విమర్శించారు, వేంటనే అ స్కీములను పునరుద్ధరించాలని డిమాండ్.మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణీకరణ,పారిశ్రామల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫీయ పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నారు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు కావున వెంటనే కబ్జాలకు గురైన చెరువులు కుంటలు కాల్వ లను ప్రత్యేక సిబ్బందిని నియమించి శాటిలైట్ సిస్టం ద్వారం సర్వేలు చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి. అలాంటి వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలి.జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారు, 50సం. రాలు నిండిన మత్స్యకారులకు రూ/- 5 వేల వృద్ధాప్య పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు, సంఘం జిల్లా నాయకులు గంగాదేవ్ దాసు భాషయ్య గంగాదేవ్ ఇస్తారి నిరుడు ముత్తయ్య కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో కందుల హనుమంతు జిల్లా నాయకులు టిఎంకెఎంకెఎస్ భువనగిరి యాదాద్రి జిల్లా

# వంట కార్మికుల సమస్యలపై సర్వే..



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 2:**

పాఠశాలల్లో మధ్యాహ్న తయారీ వంట కార్మికుల సమస్యలపై ఏఐటియుసి శనివారం సర్వే చేపట్టింది.స్థానిక హై స్కూల్ కి వెళ్లి వంట కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్ మాట్లాడుతూ..నెలనెల కార్మికులకు బిల్లులు చెల్లించాలని,ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఏటియుసి నాయకులు కంచ వెంకన్న,బొల్లోజు రామ్మోహన చారి, వంట కార్మికులు బుర్ర అశ్విని,కందునూరి అరుణ, దివిచర్ల నాగలక్ష్మి, వడ్డేపల్లి నవ్య శ్రీ ,తాళ్లపల్లి లక్ష్మి ,లింగారపు స్వప్న ,కొమ్ము నాగమ్మ పాల్గొన్నారు.

# శిశువుకు ముర్రుపాలు పట్టించాలి..

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ దుర్గ**

**- కోమటి పల్లిలో తల్లిపాల వారోత్సవాలు..**



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 2:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామం లోని అంగన్వాడి సెంటర్-1 లో గ్రామ పరిధి కేంద్రాలకు సంబంధించి శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్రంలో వేసిన చార్టులు ఆకర్షించాయి.తల్లిపాల



ప్రాముఖ్యతపై ఐ సి డి ఎస్ సూపర్వైజర్ దుర్గ వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ముర్రుపాలు తాగించడం న్నారు ఎంతో మంచిదన్నారు. దీంతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, తల్లి బిడ్డల అనురాగం పెంపొందుతుంది అన్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, అంగన్వాడి టీచర్లు జ్యోతి ,రాజకుమారి, కవిత ఆశాలు తల్లులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలి..

## - ఏఐపీకేఎమ్మెస్ జిల్లా నేత వీరన్న.




**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 2:**

వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అందించాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఏఐపీకే ఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మేచరాజు పల్లి పంచాయతీ కార్యదర్శి కి శనివారం వ్యవసాయ కూలీలతో కలిసి వినతి పత్రం అందజేశారు.సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్యక్రమం నిర్వహించామన్నారు.కార్యక్రమంలో జక్కుల యాకయ్య,దొడ్డ కేశవులు, రవీందర్, ఐలయ్య, సైదులు, సోమయ్య,మల్లయ్య, సాయిలు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు మొక్కలు నాటిన"శివాక్ష"..

**- విజ్ఞాన్ హై స్కూల్లో ఘనంగా వనమహోత్సవం..**



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు 2:**

చిన్నారి భారీ శివాక్ష పుట్టినరోజు పురస్కరించుకొని పాఠశాల ఆవరణంలో మొక్క నాటించి మంచి సంప్రదాయానికి శ్రీకారం చుట్టింది విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యం.మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్లో హెచ్.ఎం.గంజి అర్చన రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు.ఈ క్రమంలో 3 వ, తరగతి శివాక్ష తో మొక్క నాటిన అనంతరం టీచర్స్, స్టూడెంట్స్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. బర్త్ డే రోజు ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని, ఏదేని పండ్ల విత్తనాలను అడవిలో,ఖాళీ ప్రదేశాలలో చల్లాలని దీంతో మొక్కలు చెట్లు గా ఎదిగి కాయలు కండ్లుగా మారి జంతువులకు ఆహారాన్ని అందిస్తాయన్నారు.మంచి గాలికి,వర్షాల రాకకు చెట్లే కీలకమన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్, కుంచాల నిర్మల, మద్దెల నీరజ, యనమల్ల అనిత ,కొణతం స్వప్న, తోట అనిత ,బోళ్ళ సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్లూరులో 17 అడుగుల అంబేద్కర్ ఆవిష్కరించనున్న సభాపతి

- జిల్లా లోనే అతి ఎత్తైన విగ్రహంగా గుర్తింపు...
- విజయవంతం చేయాలని శిల్పి హెూతి బస్వరాజ్ పిలుపు.

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 02:**

వికారాబాద్ జిల్లా పట్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈనెల 3వ తేదీ ఆదివారం ఉదయం 11:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు శిల్పి బసవరాజ్ పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని స్వయంగా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహం జిల్లాలో అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహం కావడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎత్తైన విగ్రహాలలో





మూడవ స్థానాన్ని పొందినదిగా నిర్వాహకులు పేర్కొన్నారు. విగ్రహాన్ని ప్రఖ్యాత శిల్పకారుడు డాక్టర్ హెూతి బస్వరాజ్ రూపొందించారు. విగ్రహం 17 అడుగులు 6 అంగుళాల ఎత్తు కలిగి ఉంది. విగ్రహాన్ని రూపొందించడానికి మూడు నెలల సమయం తీసుకుని, ఆరుగురు శిల్పకారుల బృందంతో కలిసి పనిని పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ విగ్రహాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం - పట్లూరు వారి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. సంఘ అధ్యక్షులు బంటం పృథ్వీరాజ్, కమిటీ వ్యవస్థాపకులు రాచమల్ల నారాయణ (రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు), మేతార్ రాములు, బంటు బాలయ్య (రిటైర్డ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్), బి. నర్సింగ్ (రిటైర్డ్ మిధాని ఉద్యోగి), ఎన్. శంకర్ (మాజీ ప్రెసిడెంట్), వై. పాండు (అసిస్టెంట్ ఇంజనీర్) తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జహీరాబాద్ లో ఘనంగా పోచమ్మ, బాలమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 02:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం హౌసింగ్ బోర్డ్ వెంకటరమణ కాలనీలో నూతనంగా నిర్మించబడిన ఆలయంలో పోచమ్మ, బాలమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి శుక్రవారం విగ్రహాల ఊరగింపు హెూమం పూజా కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఆయా దేవతల పూజ చండీయాగం విగ్రహాల జలాధివాసం నిర్వహించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ఆదిలక్ష్మి ఆశ్రమము డాక్టర్ బసవలింగ అవధూత గిరి మహారాజ్ లో పాల్గొన్నారు. అనంతరం ఆశ్రమ మారాజులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని భక్తులకు తెలిపారు. పోచమ్మ, బాలమ్మ పోతురాజుల విగ్రహాలు హౌసింగ్ బోర్డ్ పోచమ్మ మందిరంలో



ప్రతిష్టించడం చాలా ఆనందనియమని తెలిపారు. భక్తులకు వివిధ ఆశ్రమ మహారాజులు పలు ప్రవచనాలు వినిపించారు. చుట్టుప్రక్కల కాలనీవాసులు ఉదయం అమ్మవార్లకు ప్రతి ఇంటి నుండి తీసుకువచ్చి అమ్మవారి లకు నిరాభిషేకం



నిర్వహించారు. అనంతరం దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు. ఆదివారం నాడు పోతురాజులచే బోనాల ఊరేగింపు ఉంటుందని ఆలయ నిర్వాకం తెలిపారు.

# అధికారుల నిర్లక్ష్యం...శృతి మించుతున్న రియల్టర్ల ఆగాడలు...

- అధికార పార్టీ నాయకుల అండదండలతో వాగులు నాళాలు మాయం...
- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 02:**

జహీరాబాద్ పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని వారి కార్యాలయంలో శనివారం వారు మీడియా సమావేశం నర్వహించి మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గంలో





రియల్ ఎస్టేట్ మాయ నడుస్తున్నదని, బయటి వారందరు వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేసుకుని అందులో ఉన్న జలవనరులు వాగులు నాళాలు మూసివేస్తు వరద నీరు పోయేందుకు దారి లేకుండా మూసివేస్తున్నారని వారు ఆరోపించారు. వీటిని అరికట్టే అధికారులు చోద్యం చూస్తూ కూర్చున్నారని పేర్కొన్నారు. ఉదాహరణకు జహీరాబాద్ బైపాస్ నుండి భరత్ నగర్, అల్గోల్ రోడ్డు ప్రక్కన వెంచర్ వేస్తున్నారు ఆ రోడ్డు పైనుండి వచ్చే నీరు క్రిందికి పోయేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆర్.అండ్.బి అధికారులు కల్వర్టు కట్టారు కానీ ఆ నీటి ప్రవాహాన్ని ఆపుతు ఆ కల్వర్టు కు అడ్డంగా రియల్ వ్యాపారులు గోడ నిర్మించారన్నారు. వారిపైన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబధిత అధికారులను సూటిగా ప్రశ్నించారు. ఇది అంత అధికార పార్టీ నాయకుల అండదండలతో జరుగుతున్నట్లు కనబడుతున్నదని వారు ఆరోపించారు. ఆర్.అండ్.బి,ఇరిగేషన్ అధికారులు ఆ కల్వర్టు కట్టిన ఆవశ్యకతను గుర్తించాలన్నారు. అదేవిదంగా అధికారులు తాము పనిచేసేది ప్రజాహితం కోసమని గుర్తించి తక్షణమే సర్వే చేసి ఆ గోడను కూలగొట్టి కల్వర్టును ఉపయోగంలోకి తేవాలన్నారు. లేని యెడల ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలు నీటిలో మునిగే అవకాశాలున్నాయని తెలిపారు. అదేవిదంగా ఆ అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనేవారు కూడా జాగ్రత్త పడాలని, ఇది అంత నీటితో నిండే ప్రాంతం అని గుర్తించాలన్నారు. అదేవిదంగా అల్గోల్ దారిలో కల్వర్టు గతంలో నిర్మించినది ఉన్నా శిథిలావస్థలో ఉన్నదని, ఆ కల్వర్టు పైన సైడ్ గోడ లేని కారణంగా వాహన ప్రయాణికులకు అక్కడ వాగు ఉన్నదా? దారి ఉన్నదా? అనే తెలియని పరిస్థితి ఉన్నదన్నారు. దీనివల్ల వాగులో పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయనన్నారు. కాబట్టి తక్షణమే అధికారులు స్పందించి ఆ కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివకుమార్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, డి.మాణిక్ ప్రభు గౌడ్, ఈశ్వరప్ప, సి.యం. విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహారెడ్డి, విఠల్, ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆటల్లో గెలుపు ఓటములు సహజం

- టోర్నీలో పాల్గొననున్న కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల క్రీడాకారులు...
- పోటీలను నిర్వహిస్తున్న శ్రీనివాస్ నాయక్ ని అభినందించిన డిఎస్పీ...
- పవార్ శ్రీనివాస్ నాయక్ పోటీలను ప్రారంభించిన డిఎస్పీ, పట్టణ సిఐ, ఎస్ఐ...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 02:**

ఫుట్ బాల్ ఆటతో క్రీడాకారులకు మంచి శారీరక దారుఢ్యంతో పాటు దృఢమైన శరీరం కలిగి ఉంటారని జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ అన్నారు. శనివారం నాడు పట్టణంలోని శ్రీ మోగిలిగుండ్ల బాగారెడ్డి క్రీడా మైదానంలో 2 రోజుల డే అండ్ నైట్ పవార్ శ్రీనివాస్ నాయక్ అంతరాష్ట్ర ఫుట్ బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిధులుగా జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, పట్టణ వలయాధికారి పి శివాలింగం, పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు. మొదటి పోటీ డాన్ బాస్కో హైదరాబాద్, స్పోర్టింగ్ క్లబ్ బీదర్ కర్ణాటక మధ్య పోటీని డిఎస్పీ బాల్ ని కిక్ చేసి ఆటలను



ఆరంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1965 నుంచి నేటి వరకు ఎంతో మంది ప్రావీణ్యం గల ఫుట్ బాల్ క్రీడాకారులను జహీరాబాద్ ప్రాంతం నుంచి పరిచయం చేసి దేశం నలుమూలల జహీరాబాద్ పేరును నిలబెట్టారని, అంత ప్రాచుర్యం కలిగిన క్రీడను సామాజిక సేవకుడు, ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తన పేరిట నిర్వహించడం అభినందనీయం అని, టోర్నీలో 19 జట్లు కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రల నుంచి రప్పించి వారికి అన్ని రకాల సౌకర్యాలు అందించి క్రీడలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ నాయక్ ను ప్రశంసించారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినవారు పొంగిపోకుండా, ఓడిన వారు కృంగిపోకుండా ముందుకు సాగాలని కోరారు. ముఖ్య అతిధులకు పవార్ శ్రీనివాస్ నాయక్ శాలువకప్పి, బొకేతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ పి వినయ్ కుమార్, చిరగ్ పల్లి రాజేందర్ రెడ్డి, జహీరాబాద్ గ్రామీణ కాశినాథ్ యాదవ్, అల్ ఇండియా బంజారా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు వాసు నాయక్, రవీందర్ చవాన్, భానోత్ ప్రేమ్ సింగ్, మండలాల అధ్యక్షులు ధర్మ రాథోడ్, జైపాల్ నాయక్, హెూతి కె శ్రీనివాస్, పోలీస్ రమేష్ నాయక్, మాజీ ఆర్మీ అధికారి రామ్ సింగ్, భానోత్ పాండు నాయక్, సతీష్, మొహమ్మద్ అక్బర్, ఇమ్రాన్ నాని, మొహమ్మద్ నాయిమోద్దీన్, ఎజాజ్ ఖాన్, మొహమ్మద్ బాబాన్, మొహమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సాగు చేసేవారికి రవాణా చేసే వారికి నాగలిగిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణ హెచ్చరిక



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్ట్ 02 :**



నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండల ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గంజాయి నీ సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరికైనా అమ్మిన లేదా ఎవరి దగ్గరైనా కొన్న కేసు నమోదు చేసి జైలు కు పంపించడం జరుగుతోంది అంతేకాకుండా ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత పథకాలు రద్దు చేయబడును మరియు రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా లాంటి అన్ని గవర్నమెంట్ పథకాలు నిలిపివేయబడును మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును , ఎవరైనా పత్తి చేనులో గానీ , కంది చేను లో గానీ అంతర్ పంట గా గంజాయి సాగుచేసిన ఎవరికన్నా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాగలరని మరియు వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడితాయని అని నాగలగిద్ద ఎస్సై కాశీపురం రామకృష్ణ తెలియజేశారు , శనివారం కుబ నాయక్ తండ, ఇరాక్ పల్లి, మేఘ నాయక్ తండ గ్రామంలో సందర్శించి మరియు వాహన తనిఖీలు చేసిన సందర్భంగా పైన తెలిపిన సమాచారన్ని సూచించడం జరిగింది. సమాచారం ఇవ్వవలసిన నంబర్లు : సిఐ నారాయణఖేడ్: 8712656733, ఎస్సై నాగలిగిద్ద : 8712656762

# భస్మహారతిలో భక్తులు పాల్గొనండి

**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 02 :**



నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల అత్యంత మహిమాన్వితమైన శక్తివంతమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రావణ 2వ సోమవారం సందర్భంగా ఆగస్టు 4 సోమవారం సాయంత్రం 6 గంటలకు భస్మహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, బ్రహ్మశ్రీ మలమంచి గురురాజు శర్మలు శనివారం ఒక ప్రకటనలో. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైందని భస్మహారతిలో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పరమేశ్వరుని కృపాకటాక్షాలు పొందాలని కోరారు. భస్మ హారతి అనంతరం కొక్కుల జోత్స శంకర్, శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ నారాయణ్ ఖేడ్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శిశు మందిర్ లో పూర్వ విద్యార్థుల (2003-04) ఆత్మీయ సమ్మేళనం..




**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 02 :**

నారాయణఖేల్లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2003 2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులు రెండు లక్షల విలువైన సీసీ కెమెరాలను మరియు ఎలక్ట్రిక్ బెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన పూర్వ ఆచార్యులకు మాతాజీలకు సన్మానం చేశారు. ఇందుకుగాను పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రబంధకారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వచార్యులు , పూర్వ విద్యార్థులు, పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి

**మునుగోడు, ఆగస్ట్ 2 (వెలుతురు):**



తల్లి పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శివేష అన్నారు.శనివారం మండల పరిధిలోని కమ్మగూడెం అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాలు, అనుబంద ఆహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు పుట్టిన బిడ్డకు మొదటి గంటలో తల్లి ముర్రుపాలు ఎంతో ముఖ్యమన్నారు.ఆరు నెలల వరకు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు.రేపటి తరం వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిపాలు ఎంతో ముఖ్యమైనవని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ విక్టోరియా, గర్భిణీలు,బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో సమయపాలన డాక్టర్స్ పాటించడం లేదు...

- సిటీ సీటి స్కాన్ సెంటర్ ఏర్పాటు చేయాలి...
- అల్ట్రా సౌండ్ స్కానింగ్ రోజూ చేయాలి, సమస్యలు పరిష్కరించాలి...
- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హాస్పిటల్ సర్వే...

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 02:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకాల సమస్యలతో రోగులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే





సమస్యల పరిష్కారానికి పై అధికారులు చొరవ తీసుకోవాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు, కార్యదర్శులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ప్రత్యేకించి డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని మధ్యాహ్నం 12:30 దాటితే ఒక డాక్టర్ కూడా అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అదేవిదంగా సిటీ స్కాన్ మిషన్ ఏర్పాటు చేయాలని, అల్ట్రా సౌండ్ స్కానింగ్ కూడా వారానికి రెండు రోజులు మాత్రమే చేస్తున్నారని రోజువారీగా చేయాలని అదనపు సెంటర్ ను కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. డాక్టర్లు రెగ్యులర్గా సమయానికి రావడంలేదని, కనీసం మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉండకపోవడంతో రోగులు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు రాసిన మందులు కూడా అందుబాటులో లేకపోవడంతో బయట తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ వారానికి రెండు రోజులు మాత్రమే చేస్తున్నారని దీంతో ప్రైవేట్ సెంటర్లోకి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని సిటీ స్కాన్ సెంటర్ లేదని ఏర్పాటు చేయాలని, ఇతర సమస్యలు కూడా పరిష్కారం చేయాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో పరిష్కారానికి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిదులు స్పందించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు జోనసరేష్, సాయి గౌడ్ , వినోద్, కోటిరెడ్డి, మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జోసఫ్ (సిబిఎస్ఇ)లో అంగరంగ వైభవంగా ఇన్వెస్ట్ చర్ వేడుక






**మునుగోడు, ఆగస్ట్ 2 (వెలుతురు):** మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్ (సిబిఎస్ఇ) పాఠశాలలో నూతన విద్యార్థి నాయకుల ఎన్నికల ఫలితాలు, ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా శనివారం పాఠశాల ప్రాంగణంలో కోలాహాలంగా నిర్వహించారు. ఈ వేడుకలో కొత్తగా ఎన్నిక కాబడిన కౌన్సిల్ సభ్యులను అధికారికంగా నియమిస్తూ వారికి బాధ్యతలు అప్పగించబడిన అద్భుతమైన క్షణమది. ఈ మహెూన్నత కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ తుమ్మ జగన్ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్ రాణి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులు కవాతు వందనం చేసి చూపరులను ఆకట్టుకున్నారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులకు బ్యాడ్జీలను అలంకరించిన ముఖ్య అతిథులు విద్యార్థి నాయకులకు మార్గ నిర్దేశం చేసి వారి చేత పాఠశాల నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాభినందనలు తెలియజేశారు. పాఠశాల అంబాసిడర్ విద్యార్థి నాయకుల అందరి తరపున పాఠశాల క్రమశిక్షణతో కూడిన అభివృద్ధికి తోడ్పడతామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ ఆంథోనీ,పాష, ఉపాధ్యాయులు ప్రశాంత్,శ్రీనివాస్,మధు, లింగయ్య,లక్ష్మి,జయ, రాజమ్మ,శ్రీలత,బాలరాణి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన బూడిద లింగయ్య యాదవ్



**మునుగోడు, ఆగస్ట్ 2 (వెలుతురు):**
మండలంలోని ఇప్పర్తి గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డులను ఓ బి సి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ శనివారం గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూడిద లింగయ్య యాదవ్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన లబ్ధిదారులు ఏండ్ల తరబడి ఎదురు చూడగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రజా ప్రభుత్వానికి సాధ్యమైందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులంతా ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగస్వామి,సంపంగి నరసింహ,ఆవుల బంగారి,ఆడెపు లక్ష్మయ్య,దోటి యాదయ్య,జడిగల వెంకన్న,హనుమంతు, మద్ది మోహన్ రెడ్డి,గోలి యాదయ్య,చీమల అంజయ్య,బొజ్జ బిక్షం, దేవర సుక్కమ్మ,గుండాల అనిత,గంజి రాములమ్మ, అండాలు,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్, కిసాన్ కే బిజెపి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత...

**- పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన శంకరపట్నం బిజెపి నేతలు...**






**కేశవపట్నం వెలుతురు ఆగస్టు 02:** దేశానికి రక్షణగా ఉండే జవాన్ కు దేశానికి అన్నం పెట్టే కిసాన్ కి బిజెపి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ అన్నారు. శనివారం 20 వ విడత పీఎం కిసాన్ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలలో జమ చేసినందన వారణాసి నుండి భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతులను ఉద్దేశించి ప్రసంగించగా కేశవపట్నంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పీఎం కిసాన్ నిధుల విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులకు బిజెపి నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేష్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, మందాడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య, పడాల వెంకటలక్ష్మి, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్, రమణ రెడ్డిలతో పాటు ఏఇఓలు, వివిధ గ్రామాల రైతులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగరీత్యా పదవీ విరమణ సహజమే

**-గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్.**

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 02:**



గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగం చేస్తూ చండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదవి విరమణ చేసిన సందర్భంగా పుల్కల్ మండలం గొంగళూరు తాండకు చెందిన రామావత్ హరి సింగ్ శనివారం నాడు గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో విధులు నిర్వహించి అంకితభావంతో పనిచేసే అందరు మన్ననలు పొంది ఎన్నో ఉత్తమ అవార్డులను అందుకుని పదవి విరమణ చేసిన హరి సింగ్ గారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని పదవి విరమణ తర్వాత గిరిజన సమాజానికి తమ సేవలను అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్,మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,అరున్ నాయక్,రాజు నాయక్, శివాజీ లు పాల్గొన్నారు

## ఇంటింటికి సంజయన్న రాఖీ..

**-పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్.**

**రాఖీ పంపిణీ కార్యక్రమం చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డిని అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**రాఖీలతో పాటు మహాశక్తి ఆలయంలో అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పసుపు కుంకుమ అందజేత**

**అనుబంధాలకు ప్రతీక రక్షా బంధన్**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 02:**



మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి

ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు. అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబంధాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబంధాలను గుర్తుచేసుకునే విధంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిపోయే అనుబంధాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు. ...

## మాస్టర్ ప్లాన్ తో అమ్రాబాద్ మండల కేంద్రము అభివృద్ధికి బాటలు

**- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**వెల్తున్న న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ ఆగస్టు 2:** అమ్రాబాద్ మండల కేంద్రాన్ని సెంట్రల్ లైటింగ్ తో విశాలమైన రోడ్లు ఏర్పాటు చేస్తామని అందుకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అభివృద్ధి పనుల కోసం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అమ్రాబాద్ మండల కేంద్ర ప్రజలందరూ సహకరించాలని అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు. అమ్రాబాద్ మండల కేంద్రం లో జరుగుతున్న రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల లో భాగంగా శనివారం పనులను ఆయన పరిశీలించారు. మండల కేంద్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని మండల ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతోనే రోడ్ల విస్తరణ పనులు సెంటర్ లైటింగ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమ్రాబాద్ గడ్డలో పుట్టిన వ్యక్తిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని కాబట్టి మండల ప్రజలందరూ కూడా సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సూచించారు. ఎవరైనా కావాలని రాజకీయాలు చేస్తామని పనులకు అడ్డంకులు సృష్టిస్తామని చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, సీనియర్ నాయకులు బాల్ లింగం గౌడ్ , తిరుమలయ్య, ముకరం ఖాన్ , రాజారాం , మల్లికార్జున్, రాజు గోపాల్, మనోహర్ ,సంతోష్ , ఖైరత్, ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు యువకులు , స్థానిక ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు పంట సాగు చేసుకుంటూన్న 2 వేల ఎకరాల భూమిని రెవెన్యూ అదికారులు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు బదిలిటేయడం పై దళిత సంఘాలు తివ్రంగ ఆగ్రహం



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ ఆగస్టు 2:** నాగర్ కర్నూల్ జిల్లా ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో దాదాపు 80వేల జనాభా ఉన్నది ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో పట్టా భూములు మాత్రం కేవలం 26వేల ఎకరములు మాత్రమే ఉన్నవి ఈ మండలానికి నాలుగు వైపులా అడవే ఉన్నది ఇక్కడ భూస్వాములు అంటు ఎవ్వరు లేరని ఉన్నదంతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలే ఇక్కడ రెండు నుండి మూడు ఎకరాల భూమి మాత్రమే కలిగి ఉన్నారని నల్లమల అటవీ యురేనియం వెలికితీత వ్యతిరేక జేఏసీ అధ్యక్షులు కలుముల నాసరయ్య అన్నారు. మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలిగి ఉంటే వారు ఇక్కడ అతిపెద్ద భూస్వామి 40 ఏళ్ల క్రితం మావోలు ఉన్నప్పుడు నిరుపేద ప్రజలకు 10 వేల ఎకరాల ఫారెస్ట్ భూమిని ఇప్పించారని అట్టి భూమిని చదును చేసుకుని 30 సంవత్సరాల నుండి రైతులు పంటలు సాగు చేసుకుంటుంటే ఆ భూములను ఫారెస్ట్ అధికారులు గుంజుకుని ఆభూములలో చెట్లు నాటడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దానితో చాలా రైతు కుటుంబాలు హైదరాబాద్ వలస పోయిన వారి భూములు ఇందులో చాలామంది ఎస్సీ ఎస్టీ నిరు పేదలకు ఇక్కడ ఎకరం భూమి కూడ లేదు అసైన్డ్ భూములు ఫారెస్ట్ భూములు సాగుకు అవకాశం ఇవ్వలని అట్టి భూములకు ఎఫ్ఆర్ఏ పట్టాలు ఇప్పించాలని ఆరు కోరారు. ప్రజలు ఎన్నో పోరాటాలు చేసి సంపాదించుకున్న వ్యవసాయ భూమిలో పంటలు సాగు చేసుకుంటుంటే పట్టాలు ఇవ్వకపోగా ప్రజలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములను గత ప్రభుత్వం తిర్మాలాపురం ఎల్లమ్మ దేవత, నుండి లక్మాపురం పడమర నుండి మాదవానిపల్లీ, వంగురోనిపల్లీ తూర్పు నుండి రాయల గండీ దేవస్థానం వరకు గత ప్రభుత్వం ఫారెస్టు అధికారులకు వేయి ఎకరాల ప్రజలు పంట సాగు చేసుకుంటున్న భూమిని బదిలీ చేయడం ఏంటని నిలదీశారు. ఆనాడు ప్రజలు తిరుగుబాటు చేయడంతో ఇచ్చీన ఆదేశాలను రద్దూ చేస్తామన్నారు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తామ చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు రద్దు చేయక పోగా ఇప్పుదున్న ప్రభుత్వం ఆ వెయ్యి ఎకరాలు ప్రజలకు ఇప్పించకపోగా మరో వెయ్యి ఎకరాలు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్ప చెప్పాలని చూస్తున్నారని వారు మండిపడ్డారు. మండల రెవెన్యూ ఆఫీసులో రికార్డులను తనిఖీలు చేసి ప్రజలు సాగు చేసు కుంటున్నా వెయ్యి ఎకరాల లావని పట్టా భూమిని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పడం మానుకోవాలని అన్నారు. ఈ విషయంపై తహసీల్దారుని నిలదీయగా నాకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయి మా పని మమ్ముల చేసుకో నివ్వండి మా పనులకు అటంకాలు కల్పిస్తే కేసులు పెడతామని చెప్పి పోలీసుల ద్వారా బెదిరించడం జరుగుతుందని అన్నారు. మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూన్నాము 30 సంవత్సరాల నుంచి రైతులు సాగు చేసుకున్న ఫారెస్ట్ భూములకు ఎఫ్ ఆర్ ఎ, అసైన్డ్ పట్టాలు ఇచ్చి ప్రజలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములను ప్రజలకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల భూములు ప్రజలకు ఇచ్చేవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జక్క బాలకిష్టయ్య కళాకారులు అవుట రామకోటి, దళిత నాయకులు రఘుపతి పర్వతాలు తదితరులు పాల్గోన్నారు.


## ప్రతి ఒక్కరికి కంటిచూపు బాగుండాలనే ఉద్దేశంతో ఉచిత కంటి వైద్య శిబిరాలు

**- విడతల వారీగా ప్రతి మండలంలో ఉచిత కంటివైద్య శిబిరాల నిర్వహణ**

**- ఇప్పటికే అయిదు వైద్య శిబిరాలు నిర్వహించి 853 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు**

**- నేడు చండూరు మండల ప్రజలకు ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం**

**- నియోజకవర్గంలో కంటి సమస్యతో ఇబ్బందిపడే ప్రతి ఒక్కరికి సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయిస్తున్నకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు ఆగస్టు 02:** తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇప్పటివరకు ఐదు విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 853 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేశారు.. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, రెండవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన మూడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ఐదవ విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి ఆపరేషన్ లు చేయిస్తున్నారు... రాబోయే మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.. దాంట్లో భాగంగానే ఈరోజు(03-8-2025) ఆదివారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఐదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.. బంగారి గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు...చండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇప్పటికే గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రచారం నిర్వాహించారు స్థానిక నాయకులు...



# రైతును రారాజును చేయడమే మోదీ లక్ష్యం




**11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోదీదే**

**రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం**

**కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్**

**కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ**

**టెన్త్ బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు యత్నిస్తా**

**సైకిళ్ల పంపిణీకి దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం లభిస్తోంది**

**దేశంలోని ఎంపీలంతా సైకిళ్ల పంపిణీ గురించి వాకబు చేస్తున్నారు**

**ప్రభుత్వ స్కూళ్ల బలోపేతానికి మరింతగా కృషి చేస్తా**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు**

**చొప్పదండిలో సైకిళ్ల పంపిణీ, కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి సంజయ్ చేతుల మీదుగా టెన్త్ విద్యార్థులకు సైకిళ్లను అందజేసిన బండి సంజయ్**












**చొప్పదండి వెలుతురు ఆగస్టు 02:**
ఎద్దు ఏడ్చిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకుని గత 11 ఏళ్లలో రైతుల సంక్షేమం, వ్యవసాయం, అనుబంధ రంగాలకు దాదాపు రూ. 71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ఘనత మోదీ సర్కార్ కే దక్కిందన్నారు. రైతును రారాజు చేయడమే లక్ష్యంగా నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాల్లో రూ. 3.89 లక్షల కోట్లకుపైగా సొమ్మును జమ చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తెలంగాణ విషయానికొస్తే 30 లక్షల 80 వేల మందికిపైగా రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 13 వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి నుండి కిసాన్ ఉత్సవ్ దివస్ లో చేసిన ప్రసంగాన్ని బండి సంజయ్ ఆసక్తిగా తిలకించారు. అనంతరం మోదీ బటన్ నొక్కి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. కరీంనగర్ జిల్లా విషయానికొస్తే.... 1 లక్షా 81 వేల 305 మంది రైతుల ఖాతాల్లో 36 కోట్ల 26 లక్షల 10 వేల రూపాయల కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును జమ చేశారు. ఒక్క చొప్పదండి మండలంలోనే 4 వేల 612 మంది రైతుల అకౌంట్లో 92 లక్షల 24 వేల రూపాయలను జమ చేయడం గమనార్హం.



అనంతరం చొప్పదండిలో అదే వేదికపై జరిగిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ పమేల సత్పతితోపాటు జిల్లా ఉన్నతాధికారులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

ఈరోజు కాశీ విశ్వనాథుడి ప్రసాదంగా కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును రైతులకు అందజేయడం గొప్ప కార్యక్రమం. ఈరోజు దేశవ్యాప్తంగా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు వేయడం మామూలు విషయం కాదు. ప్రపంచంలోనే ఇంత పెద్ద గొప్ప స్కీం మరొకటి లేదు. ఇది వరల్డ్ రికార్డు. దళారులు, పైరవీలతో పనిలేకుండా నేరుగా ఏటా రూ. 6 వేల సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

తొలిసారి 2019 ఫిబ్రవరిలో 9 కోట్ల 70 లక్షల మందికిపైగా రైతుల ఖాతాలో జమ చేశారు. నాటి నుండి నేటి వరకు ఎన్ని ఇబ్బందులు వచ్చినా 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నాం. తెలంగాణ విషయానికొస్తే ఈ స్కీం కింద 30 లక్షల 80 వేల మందికిపైగా రైతులు లబ్ది పొందుతున్నారు. గత 19 దఫాలుగా ఒక్క తెలంగాణ రైతాంగానికి 13 వేల 8 కోట్ల 29 లక్షల రూపాయల నగదును వారి ఖాతాల్లో నేరుగా జమ చేశాం. ఈరోజు మరో 620 కోట్ల రూపాయలు జమ చేస్తుండటం సంతోషంగా ఉంది. ఎన్నికలతో, ఓట్లతో సంబంధం లేకుండా ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఠంచన్ గా కోట్లాది మంది రైతుల అకౌంట్లో డబ్బును జమ చేస్తున్న ఘనత మోదీ సర్కార్ దే.

రైతుల సంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా లెక్క చేయకుండా వారికి మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వ్యవసాయం అంటే దండుగ కాదు... పండుగ అని నిరూపించేందుకు మోదీగారి ప్రభుత్వం అధిగమిస్తూ క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి పైసలను జమ చేస్తున్న ఘనత మోదీగారికే దక్కింది. గత ఐదేళ్లలో 19వ విడతలుగా నిధులను చేసినం. ఇప్పటి వరకు ఈ స్కీం కింద 3 లక్షల 69 వేల 561 కోట్లను రైతుల అకౌంట్లో వేశారు. ఇయాళ 20వ విడత కింద మరో 20 వేల 834 కోట్ల రూపాయలను నిరంతరం కృషి చేస్తోంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాల కారణంగా ఎరువుల ధరలు రెట్టింపు అయ్యాయి. అయినా రైతులపై ఒక్క పైసా అదనపు భారం పడకూడదనే ఉద్దేశంతో మోదీ ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఎరువులను సరఫరా చేస్తోంది. మీకు తెలుసు ఎరువుల సబ్సిడీ పేరుతో ఒక్కో ఎకరాకు 18 వేల చొప్పున రైతులకు ఆదా అవుతోంది. 5 ఎకరాలున్న రైతుకు ఒక్క సీజన్ కే 90 వేల రూపాయలు ఆదా అవుతోంది. రెండు సీజన్లు కలుపుకుంటే 1 లక్షా 80 వేలు ఆదా అవుతుంది. కిసాన్ సమ్మాన్ నిధితో కలుపుకుంటే లక్ష 90 వేల దాకా ఆదా అవుతోంది.



ఇది గాకుండా మోదీగారి ప్రభుత్వం 11ఏళ్లలో వడ్లు, గోధుమలుసహా రైతులు పండించే పంటలన్నింటికీ కనీస మద్దతు ధర అందించేందుకు16 లక్షల 35 వేల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసింది. ఒక్క మన రాష్ట్రంలోనే వడ్ల కొనుగోలు కోసం లక్షన్నర కోట్ల రూపాయలకుపైగా మోదీ ప్రభుత్వం ఖర్చు చేసింది. యూపీఏ హయాంలో క్వింటాలు వడ్లకు కనీస మద్దతు ధర 1310 రూపాయలుంటే, మోదీ పాలనలో నేడు 2300 రూపాయలకుపైగా ఇస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం మోదీ రైతును రాజును కాదు...రారాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీకి అద్భుతమైన స్పందన లభిస్తోంది. దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ఢిల్లీలో చాలా మంది ఎంపీలు ఇదే విషయంపై అడుగుతున్నారు. రాబోయే రోజుల్లో పేదలను ఆదుకునేందుకు యత్నిస్తా. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా. వాస్తవానికి సైకిళ్ల పంపిణీ చేయడానికి నిర్మల్ పాదయాత్రలో ఎదురైన అనుభవాలే కారణం. స్కూల్ కు వెళ్లడానికి సైకిల్ లేకపోవడంతో చదువుకు దూరమైన విద్యార్థి దుస్థితిని చూసిన తరువాతే సైకిళ్లను పంపిణీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలున్న ఉపాధ్యాయులున్నారని, అందులో చదివితే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ఇంటి నుండి స్కూల్ వరకు నడిచే అవకాశం లేకుండా సైకిళ్లను అందజేస్తున్నట్లు చెప్పారు. సైకిల్ వల్ల సమయం ఆదా అవుతుందని, స్పెషల్ క్లాసులకు ఇబ్బంది లేకుండా హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా చదివి టెన్త్ ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు భవిష్యత్తులో ఇంటర్ విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇకపై మీరంతా తల దించుకుని చదవండి. భవిష్యత్తులో తల ఎత్తుకునేలా ఉద్యోగాలు చేస్తారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని పెంచేందుకు ఎన్ని కష్టాలు పడుతున్నారో గుర్తుకు తెచ్చుకుని కష్టపడి చదవండి. అంబేద్కర్ లాంటి మహనీయుడు పడిన అవమానాలు ఈ ప్రపంచంలోనే ఎవరూ పడలేదు. తినడానికి తిండిలేకపోయినా, సమాజం ఛీదరించుకున్నా, స్కూల్ లో చదవనీయకుండా హేళన చేస్తే... కసితో ఉన్నత చదువులు చదువుకుని అద్భుతమైన భారత రాజ్యాంగాన్ని అందించి మనందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో మీరంతా బాగా చదవాలని కోరుతున్నా.

## ఇమాంపూర్ లో నూతన సీసీ కెమెరాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**తూప్రాన్ వెలుతురు ఆగస్టు 02:-**
తూప్రాన్ మండలం ఇమాంపూర్ లో ఏర్పాటు చేసిన సీసీ కమాండ్ కంట్రోల్ కెమరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావ్ మరియు అడిషనల్ ఎస్పీ మహేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్కొక్క సీసీ కెమరా వంద మంది పోలీసులతో సమానం అని సీసీ కెమెరాల ప్రాధాన్యత గూర్చి వివరించారు.ఇమాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అమరికలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఇంత చక్కగా సీసీలను తీర్చిదిద్దిన తూప్రాన్ డీఎస్పీ, సీఐ,ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. మండలంలోని ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు కలసికట్టుగా వారి సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినంద నీయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీని ఆహ్వానించి వారి చేతుల మీదుగా ప్రారంభించారు.వారు ఈ సమావేశం మాట్లాడుతూ ఈమధ్య కాలంలో చాలా మట్టుకు క్రైమ్ పెరిగిపోవడం జరిగింది. దీనికీ అనుకూలంగా సీసీ లు ఉపయోగపడతాయని అర్ధరాత్రుల్లో అపరి చిత వ్యక్తులు ఏ ప్రాంతములో తిరిగిన సీసీ లో రికార్డు అవుతాయని దీని బట్టి చొరికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం సులువుగా ఉంటుదని ఎస్పీ తెలిపారు.ఇందులో అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ రంగా కృష్ణ, ఎస్ఐ శివానందం నాయకులు సత్యనారాయణ గౌడ్, స్వామిగౌడ్, రమేష్, నవీన్ గౌడ్, యదగిరి,మన్నె యాదగిరి, స్వామి, సత్యనారాయణ, పాండు ఎ. రాములు, స్వామి గౌడ్,జనార్దన్,శివ గౌడ్ తదితరులు ఉన్నారు.



## అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు

- **రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ**
- **సన్నబియ్యంతో ఖజానాపై రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారం**
- **సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేది లేదు**
- **మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**



**పెద్దపల్లి,ఆగస్ట్2( వెలుతురు):**
మంథని నియోజకవర్గంలో అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను రాష్ట్ర ఐటీ, మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్య ప్రకటనలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నాంది పలికింది. ప్రతి అర్హ కుటుంబం సకాలంలో సన్న బియ్యం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సన్న బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా రెవెన్యూ అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల సుమారు రూ. 3 వేల కోట్ల ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందని తెలిపారు. అయినప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని మంత్రి గుర్తుచేశారు. 'ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లను ఉపయోగించుకున్నారని తెలిపారు. అంతేకాకుండా, గత ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతీ నెల రూ. 6 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తున్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఎలాంటి ఆటంకం లేకుండా అమలు చేస్తున్నామని చెప్పారు. మంథని అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు, త్వరలో మంథనిలో మినీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు- చెప్పారు. అదనంగా, 10,200 మందికి కొత్త రేషన్ కార్డులు అందజేసినట్లు- పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం సంక్షేమం, అభివృద్ధి. మంథనిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా కృతనిశ్చయం అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాప్రభుత్వం ప్రజల గౌరవాన్ని పెంచే ఆలోచన చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ప్రజల బతుకుల్లో ఏదో మార్పు వస్తుందన్న ఆశతో ఎదురు చూశారన్నారు. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఒక్క రేషన్ కార్డు ఇచ్చే ఆలోచన కూడా చేయలేదని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం 8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి కూర్చుంటే వాటిపై ప్రతి నెల 7వేల కోట్ల వడ్డి కట్టాల్సి వస్తోందన్నారు. అయినప్పటికీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఎంత ఆర్థికభారమైనప్పటికీ ప్రభుత్వం భరించి ప్రజలకు ఒక్కపైసా ఖర్చు లేకుండా రేషన్‌కార్డు ఉన్న కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడిగే వారికి జవాబు చెప్పాల్సిన అవసరం కూడా మీపై ఉన్నదన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా వేలాది మందికి రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం అందించే కార్యక్రమం చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఏమి కావాలి వారిలో ఏ మార్పు తీసుకురావాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సన్నబియ్యం అందించాలన్న ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. గతపదేళ్లలో ఒక్కసారి కూడా గ్రూప్ ఒన్ పరీక్షలు నిర్వహించ లేదన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ పరీక్షలు నిర్వహించి దాదాపు 65వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. 200 యూనిట్ల కరెంటు- ఉచితంగా అందజేస్తున్నామన్నారు. పేద వారికి భారం ఎలా తగ్గించాలన్న ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని దానికి రాష్ట్రపతి ఆమోదం ఇప్పించాల్సిన బాధ్యత తీసుకోవాలని ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను కోరుతున్నానన్నారు.

# రైతులకు అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం

- రైతులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నదే నా లక్ష్యం
- వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' ప్రారంభించిన చంద్రబాబు

**అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ది**

దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాం

అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో ఫిర్యాదులకు అవకాశం

పథకం ప్రారంభించాక రైతులతో సీఎం చంద్రబాబు ముచ్చట్లు



ఒంగోలు, ఆగస్ట్2( వెలుతురు):

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రైతు రాజుగా మారాలి. ఎన్ని కష్టాలు ఉన్నా.. ప్రజలు సుఖసంతోషాల తో ఉండాలనేది నా ఆకాంక్ష. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ పథకంతో పేదలను గట్టెక్కించాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ప్రకాశం జిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన అనంతరం.. పొలాల వద్ద విశాలంగా ఏర్పాటు చేసిన వేదికపై రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన సీఎం.. వాటిని పరిష్కరించాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులు 'అన్నదాత సుఖీభవ' ద్వారా లబ్ధి పొందనున్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున రైతు ఖాతాల్లో జమ చేశారు. దీనికి తోడుగా కేంద్రం 'పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడతగా రూ.2 వేల చొప్పున రైతులకు సాయం అందిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7 వేలు చొప్పున జమ చేశాం. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏటా రూ.20 వేలు అందించనున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం వితంతు పింఛన్లు రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే వితంతు పింఛన్లు మళ్లీ తీసుకొచ్చాం. లబ్ధిదారులు ఎక్కడుంటే .. అక్కడే పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల కోసం ఏడాదికి తెలంగాణ రూ.8వేల కోట్లు- ఖర్చు చేస్తుంటే.. ఏపీ రూ.32వేల కోట్లు- వెచ్చిస్తోంది. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు రూ.2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారని సీఎం వివరించారు. ఎన్నికల ముందు అరాచక, దుర్మార్గపు పాలన నడిచింది. 2019లో చేసిన తప్పిదం వల్ల ప్రజల భవిష్యత్ అంధకారంలోకి వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు- చీలకూడదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంచి ఉద్దేశంతో ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా జాతీయ పార్టీ భాజపాతో పొత్తు పెట్టుకున్నాం అనిచంద్రబాబు ఇవరించారు. ప్రజలకు హాని జరగకుండా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. అభివృద్ధి చేయడం తెలిసిన పార్టీ తెదేపా అన్నారు. నిరంతరం ప్రజలతో మమేకమై పాలన సాగిస్తున్నామని అన్నారు. కేంద్రంలో భాజపా నాలుగోసారి కూడా అధికారం లోకి వస్తుందని, మోడీ పనితనమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడీ హవా పెరుగుతోందన్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు- ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాలో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం.

2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను. గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీ-డీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. పార్టీ అధినేత ఏం చేశాడు? మందలించకుండా.. మా వాళ్లకు చెప్తే చాలు...ఇళ్లలోకి పోయి రప్పా రప్పా లేపేస్తారని అంటు-న్నాడు. బాబాయ్ హత్య విషయంలో నన్నూ ఏమార్చారు. పల్నాడులో వైసీపీ కార్యకర్త ఆయన కారు కిందే పడితే ఎత్తి పొదల్లో పడేశారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం లో మామిడికి ధర లేదని మామిడి పళ్లను ట్రాక్టర్ల కింద తొక్కించి రాజకీయ విన్యాసం చేశాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు- ఫేక్ వీడియో ప్రదర్శించాడని చంద్రబాబు మండిపడ్డారు. రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టు-బాట్లు- తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు- నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు.

## దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలే

అమరావతి,ఆగస్ట్2( వెలుతురు):



ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు- పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చితవేల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు- కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలని అన్నారు. కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టు-గా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్‌తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని పవన్ అన్నారు. ప్రపంచంలో అత్యంత ప్రభావ వంతమైన నాయకులుగా మోడీ గుర్తింపు తెచ్చుకున్నారు.. వికసిత భారత్ వైపు ప్రయాణం చేస్తున్నాం.. గడ్కరీ దూరదృష్టి పట్టుదల ప్రత్యేకమని పవన్ అన్నారు. లక్ష 46 వేల కిమి జాతీయ రహదారులు పెరిగాయి. నిర్మాణ వేగం మూడు రెట్లు- బడ్జెట్ ఆరు రేట్లు- పెరిగాయని వెల్లడించారు. గడ్కరిని హై వై మాన్ ఆఫ్ ఇండియా అంటారని పవన్ కళ్యాణ్ కొనియాడారు.. మన రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో కొండ రహదారుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. అభివృద్ధి పథంలో అందరూ బావుండాలని పీఎం జన్ మన్ పథకంలో అడవి తల్లి బాటలు వేస్తున్నారని చెప్పారు. డోలి మోతల ఇబ్బందులు తొలగిపోతాయి. గత ప్రభుత్వం కూల్చివేతలతో మొదలయిందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఊరికి ఊరికి మధ్య రోడ్లు వేస్తున్నామని.. ఒక పదిహేనేళ్లు కూటమి ఉండాలన్నారు. కూటమి ఐక్యత ను దెబ్బ తీసే ప్రయత్నం చేస్తారు.. ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి తెలియాలి. తాను చేసిన కృషి వల్ల కూటమి ఏర్పడి పెట్టు-బడులు వస్తున్నాయని అన్నారు. చిన్న చిన్న పొరపాట్లు- ఉంటే బీజేపీ నాయకులు టీ-డీపీ నాయకులు సరిదిద్దుకోవాలని సూచించారు.

## పుష్కలంగా నీరున్నా.. నిర్వహణ లేదు

కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తొలుత సభకు వచ్చిన అందరికీ తెలుగులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నమస్కారం చెప్పారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయన్నారు. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలని అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పూర్, జబల్‌పూర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం అన్నారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లనే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాలన్నారు. నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు- పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. దేశం రోడ్డు నెట్వర్క్ విషయంలో ఏపీలో ఎంతో వర్కు చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారవుతాయన్నారు. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజీనీర్‌ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించు కోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలను ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

## అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నం

పొడవైన హైవే నిర్మాణం జరుగుతోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు నితిన్ గడ్కరీ, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ అని అన్నారు. ఆయన హయాంలో అనేక జాతీయ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. తొలి పీపీపీ మోడల్ రోడ్డును ముంబయి-పుణె మధ్య నిర్మించినట్లు- గుర్తు చేశారు. తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ. పోలవరానికి ఆయన ఇచ్చిన అండదండలు ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. .

గడ్కరీకి అంకితభావం, చిత్తశుద్ధి ఎక్కువ. ప్రజా చైతన్యం విషయంలోనూ చొరవ చూపే వ్యక్తి. పొలంలోనే గ్రీన్ హైడ్రోజన్ తయారు చేయాలని చెబుతుంటారు. ఆయన హయాంలోనే సాగర్ మాలా, భారత్ మాలా వచ్చాయి. ప్రపంచంలోనే మెరుగైన రోడ్ల వ్యవస్థ మనదే అవుతుంది. రాష్ట్రానికి మరో 20 పోర్టులు రాబోతున్నాయి. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పోర్టులు నిర్మిస్తాం. మన రాష్ట్రంలో డ్రై పోర్టులు మరిన్ని వస్తాయి. అమరావతిలో 189 కి.మీ ఓఆర్ఆర్ నిర్మించమని అడిగాను. విశాఖ, విజయవాడకు మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలి. వీటి ద్వారా 4 కోట్ల మంది ప్రయాణికులకు లబ్ధి జరుగుతుందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నమని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పోలవరానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అండదండలు ఎప్పటికీ మరిచిపోలేమని నొక్కిచెప్పారు. గడ్కరీ అంకితభావం, చిత్తశుద్ధి చాలా గొప్పవని కొనియాడారు. గడ్కరీ హయాంలో అనేక హైవేలు పూర్తయ్యాయని ప్రశంసించారు. అసాధ్యమనుకున్న ప్రాజెక్టులనూ గడ్కరీ పూర్తిచేశారని గుర్తుచేశారు. అపారమైన నీటివనరులు ఏపీ సొంతమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్స్ తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. అమరావతి, హైదరాబాద్, చెన్నై,బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలని సూచించారు. బుల్లెట్ రైళ్ల ద్వారా నాలుగు కోట్లమంది ప్రయాణికులకు లబ్ధి కలుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్ఆర్ అడిగామని తెలిపారు. ఏపీ అడిగిన ప్రాజెక్టులపై గడ్కరీ సానుకూలంగా స్పందించారని.. హైవేల పక్కన పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో డ్రైవర్లు లేని వాహనాలు వస్తాయని వెల్లడించారు. అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టామని చెప్పారు. ఏపీకి మరిన్ని డ్రై పోర్టులు రాబోతున్నాయని ప్రకటించారు. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

- పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం
- ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు

బెంగళూరు,ఆగస్ట్2( వెలుతురు):

ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు- రూ.10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా



తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కిలేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ.10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

వెలుతురు

cinema

# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.




## చెప్పు తెగుద్ది..అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# నా రాముడు ఎప్పటికీ రామ్‌చరణే

### మహావతార్ నరసింహ డైరెక్టర్ అశ్విన్ కుమార్



హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై మహావతార్ సినెమాటిక్ యూనివర్స్నుంచి వచ్చిన తొలి మైథలాజికల్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద హవా కొనసాగిస్తోంది. విడుదలైనప్పటి నుంచే అద్భుత రెస్పాన్స్ దక్కించుకున్న ఈ చిత్రం రెండో వీకెండ్‌లో మరింత కలెక్షన్స్ రాబడుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ పెద్ద ఎత్తున నమోదవుతుండటంతో, సినిమా హాళ్ల వద్ద సందడి నెలకొంది. ఈ విజయం నేపథ్యంలో దర్శకుడు అశ్విన్ కుమార్ కూడా చిత్రానికి మరింత బజ్ తీసుకొచ్చే భాగంగా పోస్ట్-రిలీజ్ ప్రమోషన్లలో పాల్గొంటున్నారు. ఇకపోతే, తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో డైరెక్టర్ అశ్విన్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఈ ఫ్రాంచైజీలో లైవ్ యాక్షన్ ఫిల్మ్ తీసే అవకాశం వస్తే.. అందులో శ్రీరాముడిగా ఎవరిని తీసుకుంటారనే ప్రశ్నకు ఆయన నేరుగా రామ్‌చరణ్ పేరును చెప్పుకొచ్చాడు. నిజానికి సోషల్ మీడియాలో ఇప్పటికే రామ్‌చరణ్‌కి శ్రీరాముడి పాత్రకు భారీ డిమాండ్ ఉంది. డైరెక్టర్ అశ్విన్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వాటికి మరింత అతన్ని ఇచ్చాయి. అయితే, దీనికి కారణం లేకపోలేదు.. ముఖ్యంగా ట్రిపుల్ ఆర్ చిత్రంలో అల్లూరి సీతారామరాజుగా రామ్‌చరణ్ చేసిన క్లైమాక్స్ విజువల్స్ చూసిన తర్వాత, అభిమానులు చరణ్ అచ్చం శ్రీరాముడిలా కనిపించారని అనేకమంది అభిప్రాయపడ్డారు. ఉత్తర భారతదేశంలోని ప్రేక్షకులలో కూడా ఈ పాత్రకు రామ్‌చరణ్‌ను మరింత దగ్గరగా అనిపించారని భావిస్తున్నారు. ఇప్పటికే మహావతార్ సినెమాటిక్ యూనివర్స్‌కు పునాది పడిపోయిన నేపథ్యంలో.. రాబోయే కాలంలో ఇందులో లైవ్ యాక్షన్ ప్రాజెక్ట్స్ కూడా రానున్నాయన్న అంచనాలు ఉన్నాయి. అందులో భాగంగా రామ్‌చరణ్ శ్రీరాముడిగా కనిపించబోతున్నారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నగా మారింది. కాకపోతే ఇది ఇప్పట్లో ఖరారయ్యే విషయం కాదు. కానీ, ఈ చర్చ మాత్రం సోషల్ మీడియాలో నాన్‌స్టాప్‌గా నడుస్తోంది. అభిమానుల



ఆశలు, దర్శకుడి ఆసక్తికర అభిప్రాయంతో ఈ బజ్ మరింత పెరిగే అవకాశముంది. రాబోయే రోజుల్లో ఈ విషయంపై మరిన్ని అప్‌డేట్స్ వచ్చినా ఆశ్చర్యం లేదు. ఇకపోతే మహావతార్ నరసింహ సినిమా మరో మైలురాయిని చేరుకుంది. దేశంలోని యానిమేటెడ్ సినిమాల్లో చరిత్ర సృష్టించింది. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ సినిమా 8 రోజుల్లోనే రూ.60.5 కోట్లు- వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణసంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. 8 రోజుల్లోనే ఈ ఘనతను సాధించడం ఆనందంగా ఉందని తెలిపింది. మరోవైపు అమెరికాలోనూ ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. వన్ మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిందని అక్కడి నిర్మాణసంస్థ వెల్లడించింది. ఇది డివైన్ బ్లాక్‌బస్టర్ అని పేర్కొంది.

# దూసుకుపోతున్న సైయారా మూవీ

## సైలెంట్‌గా కలెక్షన్లు రాబడుతున్నట్లు వెల్లడి

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2' , 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.






# అవార్డు గ్రహీతలకు చిరంజవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రెండోభాగం మరింత ఆసక్తిగా ఉంటుంది

### కింగ్డమ్ సీరియల్‌పై విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాల్లో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉందని విజయ్ అన్నారు. కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలెబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా ఆలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం




కలిగిందన్నారు. గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు- ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు. ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించుకున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుందని వివరించాడు.

# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

**- కమిషన్ విచారణలో అదే తేలింది**

**- సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్**

**- అందుకు మూల్యం చెల్లించక తప్పదు: పిసిసి చీఫ్**




**సంగారెడ్డి,ఆగస్ట్2( వెలుతురు):**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ట్రంప్ చెంప ఛెళ్లమనిపించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

**- డెడ్ ఎకానమీ అంటూ చేసిన ప్రకటనపై ఏఐ దిమ్మతిరిగే సమాధానం**

**- భారత్ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తోందని జవాబు**



**న్యూయార్క్, ఆగస్ట్2( వెలుతురు):**

ప్రస్తుత సాంకేతిక యుగంలో ఓపెన్ ఏఐ, చాట్‌జీపీటీ- వంటి వాటికి ప్రత్యేక ఆదరణ ఉంది. ఎలాంటి ప్రశ్నలకైనా ఈ కృత్రిమ మేధస్సు ప్లాట్‌ఫామ్‌లు సమాధానం చెబుతున్నాయి. తాజాగా ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలపై ఇవి నిర్మొహమాటంగా ట్రంప్ చెంప ఛెల్లుమనేలా సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇదే ప్రశ్నను పలు ఏఐ ప్లాట్‌ఫామ్‌లను అడగ్గా.. అవి చెప్పిన సమాధానాలు ట్రంప్ మూర్ఖత్వాన్ని తెలియచేశాయి. భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ఐదు ప్రధాన అమెరికన్ ఏఐ ప్లాట్‌ఫామ్‌లను ప్రశ్నించగా.. వాటి సమాధానాలు ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా ఉన్నాయి. భారత ఆర్థికవ్యవస్థ పతనం కాలేదు. అది డైనమిక్. ఎంతో ప్రతిష్ఠాత్మకమైనది' అని చాట్‌జీపీటీ పేర్కొంది. భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటని గ్రోక్ వెల్లడించింది. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతుంది' -జెమిని తెలిపింది. ఇక, మెటా ఏఐ, కోపైలట్ లు కూడా ఇలాంటి సమాధానాలే ఇచ్చాయి. రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తుందనే కారణంతో భారత్‌పై 25శాతం సుంకం, పెనాల్టీలు విధిస్తున్నట్లు- ట్రంప్ ప్రకటించారు. దీన్ని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్.. వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందన్నారు. వారు ఎలాంటి వాణిజ్య సంబంధాలు కుదుర్చుకున్నా పట్టించుకోనన్నారు. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్ మాటలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సమర్థించారు. ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ఆ విషయాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. దేశ ఆర్థిక, రక్షణ, విదేశాంగ విధానాన్ని భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం నాశనం చేసిందని ఆరోపించారు. అయితే, రాహుల్ వ్యాఖ్యలను సొంత పార్టీ నేతలు సైతం తప్పుబట్టడం గమనార్హం. ఈ క్రమంలో ఎఐ సమాధానాలు ట్రంప్‌కు, రాహుల్‌కు చెంపపెట్టులాంటివే.

# బసవతారకం ఆస్పత్రికి 13న శంకుస్థాపన

**- ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ**



**అమరావతి, ఆగస్ట్2( వెలుతురు):**

అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు భూమిపూజ చేయనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణ ప్లాన్‌లను సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్.. బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో ఆస్పత్రి నిర్మాణం ఉంటుందన్నారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని బాలకృష్ణ తెలిపారు. హిందూపురంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు- చెప్పారు. భారీ ఎత్తున పరిశ్రమలు, అంతర్‌రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు- చెప్పారు. మహిళా సాధికారత ఆధారంగా తీసిన 'భగవంత్ కేసరి' సినిమాకు జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని ప్రముఖ నటు-డు నందమూరి బాలకృష్ణ అన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

**- తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ**

**పాట్నా, ఆగస్ట్2( వెలుతురు):**

బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. బిహార్‌లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగ నున్నాయి.

# దోచుకున్నది దాచుకోవడానికే సింగపూర్‌కు

**- చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్ టూర్**

**- చంద్రబాబు ఏక్ నంబర్..బేటా దస్ నంబర్**

**- ఈశ్వరన్‌తో బాబుకు వాణజ్య సంబంధాలు**

**- మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శలు**



**విశాఖపట్నం,ఆగస్ట్2( వెలుతురు):**

చంద్రబాబు సింగపూర్ పర్యటనపై వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ సెటైర్లు వేశారు. అక్కడికి వెళ్లి సాధించింది ఏంటో కూడా చెప్పుకోలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని అమర్నాథ్ అన్నారాయన. శనివారం విశాఖపట్నంలో అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారు. అక్రమంగా సంపాదించిందంతా దాచుకోవడానికి ఆయన అక్కడికి వెళు _న్నారు. అందుకే ఆయన అక్కడికి వెళ్లి సాధించింది ఏమిటో చెప్పుకోలేకపోతున్నారు.. ఈ 15 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించింది ఏమిటి?. సాధించింది ఏమీ లేకే వైఎస్ జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు సింగపూర్ పర్యటనపై గుడివాడ అమర్‌నాథ్ విమర్శలు గుప్పించారు. 1995 నుంచి చంద్రబాబుకు సింగపూర్‌తో సంబంధాలు ఉన్నాయని నారా లోకేశ్ అంటు-న్నారని తెలిపారు. మేం కూడా ఎప్పటు- ÷-నంచో అదే చెబుతున్నామని.. సింగపూర్‌లో బాబుకు ఉన్న సంబంధాలేంటో అందరికీ తెలుసని అన్నారు. చంద్రబాబు 30 ఏళ్లలో 58 సార్లు సింగపూర్‌కు వెళ్లారని.. అక్రమంగా దోచుకున్నది దాచుకోవడానికే చంద్రబాబు సింగపూర్ వెళ్లారని ఆరోపించారు. అక్కడికి వెళ్లి సాధించిందేంటని నిలదీశారు. సింగపూర్‌లో ఈశ్వరన్ మీకు బిజినెస్ పార్టనర్ కాదా అని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగంగా చర్చించండని అన్నారు. అదానీ డేటా సెంటర్ గురించి చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ అది ఏర్పాటైంది వైఎస్సార్‌సీపీ హయాం. సముద్ర జలాలు ఉపయోగించు కోవాలని చంద్రబాబు, లోకేష్‌లకు ఎప్పుడైనా అనిపించిందా?. లోకేష్ చెబుతున్న బ్లూ ఎకానమీకి అంకురార్పణ జరిగింది కూడా వైఎస్సార్‌సీపీ హయాంలోనే. కేవలం ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ ప్రధానమైన మూడు పోర్టులను పూర్తి చేశారని అన్నారు. భూములను ఉద్యోగాలు కల్పించే నాణ్యమైన కంపెనీలకు అప్పగిస్తే ఫర్వాలేదు. కానీ, విశాఖలో విలువైన భూములను రియల్ ఎస్టేట్ కంపెనీలకు కట్టబెట్టారు. 99 పైసల చొప్పున.. రూ.1,350 కోట్ల విలువైన భూమిని అప్పన్నంగా అప్పగించారు. లులు సంస్థకు కారుచౌకగా భూములను, ఉర్సాకు 60 ఎకరాల భూమి ఇచ్చారు. ఎక్కడా పారదర్శకత లేకుండా భూములు కేటాయించారు. కంచె చేను మేసినట్లుగా ఉంది ఈ ప్రభుత్వ పరిస్థితి అని అమర్నాథ్ మండిపడ్డారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. కమల్ హాసన్‌ను మించిపోయాడని అమర్‌నాథ్ విమర్శించారు. లోక నాయకుడు కమల్ హాసన్ అయితే.. లోక మాయకుడు చంద్రబాబు, దశావతారాలు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. బాబు ఏక్ నంబర్, బేటా దస్ నంబర్ అంటూ మంత్రి లోకేశ్‌పైనా సంచలన కామెంట్లు- చేశారు. మామను వెన్నుపోటు- పొడిచి చంద్రబాబు సీఎం అయ్యారంటూ దుయ్యబట్టారు. రెండు రోజులుగా వైఎస్ జగన్, వైసీపీపై పడి చంద్రబాబు, లోకేశ్ ఏడుస్తున్నారని గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లి సాధించిందేమీ లేక.. ఇక్కడ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలో తెలియక జగన్‌పై పడిపోతున్నారని అన్నారు. నారా లోకేశ్ బరువు తగ్గాడు తప్ప.. బుద్ధి మాత్రం పెరగలేదని ఎద్దేవా చేశారు. బాబును మించిన అబద్ధాల కోరులా లోకేశ్ తయారయ్యారని విమర్శించారు. సింగపూర్‌లో ఎవరో ఈ మెయిల్ ద్వారా కంప్లయింట్ పెట్టారంట.. తీరా ఆ ఫిర్యాదు ఎవరు చేశారని చూస్తే టీ-డీపీ సానుభూతిపరుడే కావడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇవన్నీ కూడా వైసీపీ ఖాతాలో వేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

## అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోందని

**- రోడ్ల బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లారు**

**- కేంద్రమంత్రి గడ్కరీదే ఈ ఘనత: రామ్మోహన్ నాయుడు**



**అమరావతి,ఆగస్ట్2( వెలుతురు):**

అభివృద్ధిలో ఏపీ దూసుకుపోతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇవాళ రాష్ట్రానికి శు భదినమని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టు-కున్నామని, అదే రోజు రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నామన్నారు. రోడ్ల బడ్జెట్‌ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లిన ఘనత గడ్కరీదే. ఆయన చొరవతోనే రోజుకు దేశవ్యాప్తంగా 30 కి.మీ హైవే నిర్మాణం జరుగుతోందన్నారు. రోడ్ల అభివృద్ధిపై అనేక కార్యక్రమాలు ఆధారపడి ఉంటాయి. రాష్ట్రంలో 28 రోడ్ల ప్రాజెక్టులు తలపెట్టాం. అవన్నీ నిర్ణీత సమయంలో పూర్తవుతాయి. సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన పీ-4 కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. గడ్కరీ దగ్గర కూడా ఉంది. ఆయన పాజిటివ్, ప్రోయాక్టివ్, ప్రాక్టికల్, పీస్‌ఫుల్ (పీ-4) కేంద్ర మంత్రి. ఆయన వద్దకు వెళ్లినవారు నవ్వుకుంటూ బయటకు వస్తారు. పదేళ్లుగా నితిన్ గడ్కరీ పని చూసి చాలా ప్రభావితమయ్యా. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ఇప్పుడు 162 అయ్యాయని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కుకు కేంద్రం అండగా నిలబడింది. విశాఖ రైల్వే జోన్‌కు అడుగులు వేగంగా పడుతున్నాయి. గతంలో చేయలేని అభివృద్ధిని ఇవాళ ఎలా చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్ర భవిష్యత్‌ను తొక్కుకుంటూ వెళ్లే నాయకులతో జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. మొక్క నాటి పెద్దదై ఫలాలు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి చెట్టు-ను కసాయికి అప్పగిస్తే మొత్తం చెట్టు-నే తొలగిస్తాడు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి.

# ప్రధాని మోడీ తదితరుల పేర్లు చెప్పాలని ఒత్తడి

**- మాలేగావ్ కేసులో నిర్దోషి ప్రజ్ఞా ఠాకూర్**



**భోపాల్,ఆగస్ట్2( వెలుతురు):**

మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. భాజపా సీనియర్ నాయకుడు రామ్ మాధవ్ సహా పలువురి పేర్లు చెప్పాలని వారు నాపై ఒత్తిడి తెచ్చారు. నన్ను హింసించారు. నన్ను ఆసుపత్రిలో అక్రమంగా నిర్బంధించారు. నేను గుజరాత్‌లో నివసించడం వల్ల ప్రధాని మోదీ పేరు కూడా చెప్పించాలని చూశారు. నేను అబద్ధాలు చెప్పాలని వారు ప్రయత్నించారు. అవి అబద్ధాలు కావడంతో నేను ఎవరి పేరు చెప్పలేదని ప్రజ్ఞ మీడియాతో మాట్లాడారు. మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీ-ఎస్ అధికారి మహబూబ్ ముజావ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన సంగతి తెలిసిందే. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- చెప్పారు. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందితో పాటు- రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణి ప్రధాన నిందితులుగా కేసు నమోదైంది. ఈ కేసులో ఎలాంటి బలమైన ఆధారాల్లేవు అని తీర్పు వెలువరించింది.

## జగన్‌కు జ్ఞానోదయం కావడం లేదు: ప్రత్తిపాటి



**పల్నాడు,ఆగస్ట్2( వెలుతురు):**

రైతులను వేధించినందుకే జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అయినా జగన్ గుణపాఠం నేర్చుకోవడం లేదన్నారు. రెచ్చగొట్టే కార్యక్రమాలే జగన్ ఎజెండగా మారాయని అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడులో నిర్వహించిన 'అన్నదాత సుఖీభవ' ప్రారంభం సందర్భంగా ఏర్పాటు- చేసిన ఎడ్ల ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులను ఐదేళ్లపాటు- పట్టించుకోని వారు కూడా మాట్లాడుతున్నారు. పెట్టు-బడులు రాకుండా తప్పుడు మెయిల్స్ పెట్టేవాళ్లు ప్రజలకు అవసరమా? జగన్ లాంటి వ్యక్తితో రాష్ట్రానికి, ప్రజలకు ఎప్పటి-కై-నా ప్రమాదమే. ఏడాదిలో భూ సమస్యలు, రెవెన్యూ వివాదాలు పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com